అమృతాంజనేవారి
వ్రణామరమంధు
Amrutanjan RINGWORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యౌషధము
AMRUTANJAN

319567

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 227 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO గురువారం 21-11-1957 Reg No M 1118 6 పుటలు 7 నయాపైసలు

నెల్లూరు, చిత్తూరుజిల్లాల్లో వరదపాలైనచేలకుశిస్తుమినహాయింపు

కోకా సుబ్బారావు సుప్రీంకోర్టుకు బదిలీ

న్యూఢిల్లీ, నవంబరు 19

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావును సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తున్నారని తెలిసింది

న్యాయమూర్తి గోవిందమీనన్ మృతివల్ల యేర్పడిన ఖాళీలో శ్రీ సుబ్బారావును వేస్తారట.

సూళ్ళూరుపేట ఉన్నతపాఠశాలస్థితి వరదబాధితులకు ఆశ్రయమైంది

నెల్లూరు, నవంబరు 18: సూళ్ళూరుపేట ఉన్నత పాఠశాలలో వరదబాధితులు తలదాచుకొంటున్నారు. వాగా వరదల కారణంగా వాళ్ళల్లో ఎవరికైనా అంటువ్యాధులు రావడమే జరిగితే అవి పాఠశాలలోని విద్యార్థులనుమాత్రం వదలిపెడతివా? అభియంవల్ల పిల్లలను పాఠశాలకు పంపించడంలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి తల్లిదండ్రులు విన్నవించారు అయితే స్కూల్ ఫైనల్ తరగతుల పరీక్షలుమాత్రం జరుగుతున్నవి ఆ తరగతితప్ప మిగతా పాఠశాలను మూసివేశారు

రాకెట్లలో రష్యాదే పైచేయి

అమెరికాకు ఖండాంతరవేధి అస్త్రాలు లేవని కృష్చేవ్ ప్రకటన

మాస్కో, నవంబరు 19

"అమెరికా దగ్గర ఖండాంతరవేధి అస్త్రాలులేవు అవేగనుక వారి దగ్గరవుండి వుంటే, ఈ పాటికి, వారుగూడా, మాకు వుల్లే, స్పుత్నిక్‌లను వదిలివుండేవాళ్లేనని, రష్యా కమ్యూనిష్టుపార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ నికితా కృష్చేవ్ అన్నారు

శ్రీ కృష్చేవ్ ఇంకా ఈలా అన్నారు "మేము స్పుత్నిక్‌లను, ఈ ఖండాంతరవేధి అస్త్రపద్ధతిని ఉపయోగించే అంతరిక్షంలోకి వదిలాము. అమెరికావారు, ఇంతవరకు అటువంటి స్పుత్నిక్‌ను దేన్నీ వదలలేదు అందువల్ల వారిదగ్గర ఖండాంతర వేధులు లేవని తేలిపోతోంది. అదీకాక, వారు, 11 కిలోగ్రాముల ఉపగ్రహాన్ని వదులుతారట అదికూడా ఎప్పుడు పేకి పోయేది తెలియదు. మేము వదిలిన మొదటి స్పుత్నిక్ బరువు 83.6 కిలోగ్రాములు. (కిలోగ్రాము అనగా 1000 గ్రాములు అనిఅర్థం 1000కిలోగ్రాముల 2.2046 పౌండ్లు తూకానికి సమానం కిలోగ్రాము అన్నమాటకు 1000 అని అర్థం) స్పుత్నిక్ బరువు 508 కిలోగ్రాములు. కిలోగ్రాము అంటే 1000 కిలోగ్రాముల బరువుగల స్పుత్నిక్‌నుకూడా పేకు వదలగలమ"

"రాకెట్ల నిర్మాణంలోను, ఖండాంతరవేధుల నిర్మాణంలోను రష్యాదే పైచేయి. రష్యాలో శాస్త్రవిజ్ఞానము ఇంజనీరింగు, ఎక్కువ పెంపొందినకారణంగా, మాది ఇట్లా పైచేయి అయింది మాదేశంమీద ఎవరు దాడిచేసినా, వారికి ఆసియాలో, ఆఫ్రికాలో ఐరోపాలో వున్న సర్వసైన్యస్థావరాలను, నాశనం చేసి వెయ్యగల రాకెట్లను మా ఇంజనీర్లు తయారుచేశారు అందువల్ల ఈ స్థావరత్యాగం ఇప్పుడు వృథాఅయిపోతోంది బాంబర్లు వృథాఅయిపోతున్నాయి ఖండాంతరవేధి పృథ్వి కాపడంవల్ల, ఈ విషయం తేలిపోయింది.

"నిశ్శస్త్ర యుద్ధకరణాన్ని గూర్చి ఒప్పందత అంటూ కుదిరితే ఆ రాజ్యాలతో, ఈ రాజ్యాలతో, క్రీడా మార్పిడిని పాటించి, ఈ రాకెట్ల, తడాఖా చూపించి, ఆ అంతరిక్షం కాటివి ప్రదర్శనశాలల్లో పెట్టడానికి కావలిస్తే, శాశ్వతం చేసివెయ్యడానికి, మా శక్తి అభ్యంతరంలేదు

యూరప్‌లో చోదితాస్త్రాలస్థావరం

వచ్చే అట్లాంటిక్‌కూటమి సమావేశంలో చర్చ

వాషింగ్టన్, నవంబరు 19 ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలు, త్వరలో పారిస్‌లో జరుగబోయే సమావేశంలో యూరప్‌లో స్వయంచోదితాస్త్రాల స్థావరాలను ఏర్పాటుచేసే అంశంపై చర్చజరగవచ్చునని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డలెస్ చెప్పారు

గత మార్చిలో జరిగిన చెర్చిల్ సమావేశంలో, యీ విషయమై చేయవలసిన ఏర్పాట్లనుగురించి, బ్రిటన్‌తో ఒక ఒడంబడికి కుదిరిందంటూ అదేవిధమైన ఏర్పాట్లు జరిపిందటానికి వచ్చే పారిస్ సమావేశం కృషిచేస్తుందన్నారు

జనవరి-జూన్ మధ్య 84,649 కోతుల ఎగుమతి

న్యూఢిల్లీ, నవంబర్ 19 వైద్య పరిశోధన శిక్షణతదనంతర నిరోధక టీకాల మందు తయారీ కోసం యీ సంవత్సరం జనవరి జూన్ మధ్యకాలంలో 84 649 కోతులను ఎగుమతి చేయటం జరిగిందని వాణిజ్యము పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ శ్రీప్రకాశ్ చంద్ర లోక్ సభలో చెప్పారు

పోర్చుగీసు సైనికునికి ఆశ్రయం

న్యూఢిల్లీ నవంబర్ 19 గత సెప్టెంబర్‌లో ఒక పోర్చుగీసు యూరోపియన్ సైనికుడు భారతదేశంలో ఆశ్రయం కోసం వచ్చాడనీ, పోర్చుగీసు అధికారులవైఖరికి విసుగెత్తినట్లు పరిహరించి అధికారులతో అతడు చెప్పాడనీ, శ్రీ శ్రీనారాయణ్ దాస్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ శ్రీప్రకాశ్ లోక్ సభలో వ్రాతపూర్వకంగా తెలిపారు.

రేపటినుంచీ కలకత్తా మార్గంలో రైళ్లు

మద్రాసు నవంబరు 20 నెల్లూరు పేట-మద్రాసు మధ్య వరదలవల్ల పాడైన రైలు మార్గంలో రేపటినుంచి రైళ్ళు మామూలుగా నడుస్తాయని తెలుస్తున్నది నవంబరు 25 తేదీనుంచి పాడైన యీ మార్గం మరామతు ఇప్పటికి అయినదనీ యీ రోజు ఢిల్లీనుంచి మద్రాసుకువచ్చే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ యీ మార్గంలోనే సుమారు ఒక గంటసేపు ఆలస్యంగా వస్తున్నదని రైల్వే అధికారులు తెలియజేశారు

రేపటినుంచీ యీ మార్గంలో కలకత్తా మెయిల్ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ తిరిగిరి బండ్లు మామూలుగా నడిచి గలవు అయితే యీ రైళ్ళు బయల్దేరవలసిన వేళలు గురించి అధికారుల నిర్ణయం యింకా తెలియలేదు

పాన్సేరి ప్రయాణీకుల సంఘ ప్రతినిధుల కోరికపై మద్రాసునుంచి సాయంత్రం 6 20 గంటలకు ప్యాసింజరు బయల్దేరి గుమ్మిడిపూండి దివరకు వెళ్ళి రావటానికి అధికారులు ఏర్పాటు చేశారు

బుణాల వసూళ్లు కూడా వాయిదా: తక్షణం రూ 40 లక్షల ఖర్చు అవసరం

చెరువుల రోడ్ల మరమ్మతులు: ముఖ్యమంత్రి హామీ

(స్వకీయ విలేఖరి)

కాళహస్తి, నవంబరు 19 "కాళంగినది చిన్నదే అయినా ఈ తాలూకాలో వరదవల్ల ఇంత ఎక్కువ నష్టం జరగడం ఆశ్చర్యం నెల్లూరు చిత్తూరు జిల్లాలలో వరదవల్ల నష్టపడినవారికి పూర్తి శిస్తుమినహాయింపు సౌకర్యంఇచ్చి, బుణాల వసూలు అప్రవేయవలసినదిగా ఉత్తరువులు ఇస్తాము" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు

గూడూరు సూళ్ళూరుపేట తాలూకాలలో వాగా, వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలను చూచి, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ బలరామిరెడ్డి శాసన సభ్యుడు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి వెంటరా ముఖ్యమంత్రి నిన్న ఇక్కడికి వచ్చారు జిల్లాకలెక్టరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు స్వాగతం చెప్పారు

ఏర్పేడువద్ద ముఖ్యమంత్రికి పంచాయతీ అధ్యక్షుడు స్వాగతం చెప్పగా ఆ గ్రామంలోని చెరువును చూపించారు చెరువులో చుక్క నీళ్లు లేవు.

చిన్న అంజిపేడు గ్రామంలో ముఖ్యమంత్రికి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె సుబ్బారెడ్డి స్వాగతం చెప్పారు చెరువుకు పటిమంగా కట్టవేసినందుకు ముఖ్యమంత్రి పంచాయతీ అధ్యక్షుడిని అభినందించారు చెరువుకు రాతికట్టడం కట్టించడం అవసరమని పంచాయతీ అధ్యక్షుడు వివరించారు

అటుతిరువాత ఇసుకతాగెల్లి గ్రామంలోని చెరువును చూచి పాపాయపేటకు ముఖ్యమంత్రి వెళ్లారు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎ వి గోపాలనాయుడు స్వాగతం చెప్పారు చెరువులను వెంటనే బాగుచేయించవలసినదిగా విజ్ఞప్తిచేశారు

చెలూరు మడిబాక చెరువులకు ఉంగరపు కట్టలు నిలవలేదు ఇంకా కట్టుదిట్టంగా చెరువులకు కట్టలనవేయడం అవసరమని ముఖ్యమంత్రి అన్నారు ధైర్యంగా వ్యవహరించవలసినదిగా రైతులకు విజ్ఞప్తి చేశారు. వరదవల్ల నష్టపడిన రైతులకు ప్రభుత్వం తప్పకుండా సహాయపడుతుందని హామీ ఇచ్చారు చిన్నచిన్న కుటుంబాలకు స్వల్పకాలిక బుణాలను ఇప్పిస్తే బాగుంటుందన్నారు

పల్లం-కాళహస్తి రోడ్డు-ఆక్కురి రోడు తిరుపతి-వైరాజు ఖండ్రిగరోడ్డు చెంచేరు రోడ్లకు మరమ్మతు చేయించేందుకు ప్రత్యేక ధన సహాయ కోసం ప్రభుత్వానికి వ్రాయవలసినదిగా ప్రాంతీయ ఇంజనీరును ముఖ్యమంత్రి కోరారు 18వ తేదీరాత్రి తిరుపతికి వెళ్ళి శ్రీ వెంకటేశ్వరస్వామిని సందర్శించి ఉదయం ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చారు ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్ వెంకటకృష్ణయ్యర్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ బలరామిరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ చంగల్వరాయనాయుడు, వెంకటస్వామిరెడ్డిగారలు కూడా ముఖ్యమంత్రితో వచ్చారు

కాళంగి రిజర్వాయరును ముఖ్యమంత్రి, ప్రధాన ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యర్ తనిఖీచేశారు రిజర్వాయరుకు 250 అడుగుల గండిపడి మరమ్మతుకు దాదాపు రు 87 వేలు అవుతుందట

రిజర్వాయరు పరిమాణం పెంచకపోతే ఇటువంటి ప్రమాదాలు తప్పవని ముఖ్యమంత్రికి శ్రీ బలరామిరెడ్డి వివరించారు రిజర్వాయరు ఎత్తును రెండు అడుగులు పెంచడం అవసరమన్నారు

వ్యవసాయానికి పనికిరాకుండాపోయిన చేలకు పరిహారం ఇప్పించవలసినదిగా ముఖ్యమంత్రికి అదివరకే మయ్యగుంట గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు అవసరమైన సహాయం తాత్కాలికంగా చేయవలసినదిగా జిల్లా అధికారులకు ఉత్తరువులు పంపించామని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు

కొండవపల్లి గ్రామంలో శ్రీ సంజీవరెడ్డికి శ్రీ ఎస్ వెంచురామయ్య విందు చేశారు

మదరాసు రోడ్డు పై వరదయ్యపాళెందాకా ముఖ్యమంత్రి వెళ్ళి వచ్చారు దారిలో పల్లపూల చెరువును ఇంకా కొన్ని చెరువులనూ చూచారు

పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె రామలింగారెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు ఆ గ్రామంలోని చెరువును ముఖ్యమంత్రి చూచారు

ఆ తరువాత కాళహస్తి రహదారి బంగాళాలో పలు గ్రామాల రైతుల విజ్ఞప్తులను ముఖ్యమంత్రి విన్నారు ప్రత్యేక ఇంజనీరింగు సిబ్బందిని ఏర్పాటు చేయమనీ గండ్లను శాశ్వతంగా బాగు చేయిస్తారని ముఖ్యమంత్రి రైతులకు హామీ ఇచ్చారు

ఆ తరువాత స్థానిక అనుపత్రిలో కలరా వ్యాధి చికిత్స పొందుతున్న రోగులను ముఖ్యమంత్రి పరామర్శించారు జిల్లావైద్యాధికారి శ్రీ హేమచంద్రన్ జిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు కలరా వ్యాధి వచ్చినందున ఇంతవరకూ 16మంది రోగులను ఆసుపత్రిలో చేర్చామనీ ముగ్గురు మరణించారనీ మిగతా రోగులు కోలుకొంటున్నారనీ ముఖ్యమంత్రికి వివరించారు వ్యాధి ప్రబలకుండా కట్టుదిట్టాలు చురుకుగా జరుగుతున్నవని చెప్పారు

కలరా వ్యాధి నిరోధక మందులను ఇతర వైద్యులు కూడా ఇస్తున్నారు ఇప్పటికి 12 వేల మందికి ఇచ్చారు ఆసుపత్రి భవనాన్ని ముఖ్యమంత్రి వివరంగా చూచారు విస్తృతం చెయ్యడానికి ప్రతిపాదనలను పంపించవలసినదిగా వైద్యశాఖ డైరెక్టరును ముఖ్యమంత్రి కోరారు

250 చెరువులకు గండ్లు

కాళహస్తి తాలూకాలోని మొత్తం 343 చెరువులలోనూ దాదాపు 250 చెరువులకు గండ్లు పడినవి ఈ తాలూకాకు ఇంత ఎక్కువ నష్టం జరగడానికి ఇదే ప్రధాన కారణం

శిస్తు మినహాయింపు సౌకర్యం

పత్రికలవిలేఖరులతో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటా చెప్పారు "కాళంగినది చాలా చిన్నదే అయినా ఈ తాలూకాలో కాళంగి వరదవల్ల ఇంత నష్టం జరగడం ఆశ్చర్యం పంటలు నష్టపడినవారందరికీ శిస్తు మినహాయింపు సౌకర్యం ఇస్తాము చేలల్లో పంటలు నష్టపడిన రైతులకు శిస్తు మినహాయింపు సౌకర్యంతోపాటు, ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిల వసూళ్ళన్నింటినీ వాయిదా వేస్తాము"

"కోట, గూడూరువంటి ప్రాంతాలలో వరద బాధితులకు వంటనే సహాయం ఏర్పాటు చెయ్యడానికి వీలుగా స్థానిక అధికారులకు తగినంత స్వేచ్ఛ ఇవ్వడం వంతోపించవలసిన పంగతి చెరువులకూ, రోడ్లకూ గండ్లు పడినందువలనే కాళహస్తి తాలూకాలో ఎక్కువ నష్టం జరిగింది వీటిమరమ్మతుకోసం ఒక్క కాళహస్తి తాలూకాలోనే ప్రభుత్వం పది పదిహేనులక్షల రూపాయలదాకా ప్రభుత్వం వెచ్చించవలసి ఉంటుంది ప్రభుత్వం చేసే సహాయానికి తోడుగా కాంగ్రెసు సంఘాలవంటి ప్రజాహిత సంఘాలు కూడా వరద బాధితులకు సహాయపడితే బాగుంటుంది"

"ఈ ఘోరప్రమాదంలో ప్రజలు నైతిక నిబ్బరాన్ని కోల్పోలేదు అదుకు ప్రజలను అభినందిస్తున్నాను గట్టి సంకల్పం ఉంటే ఎంతటి సుదీర్ఘ సమస్యనైనా పరిష్కరించగలమని ఈ విపత్తువల్ల విదితమైంది"

సూళ్ళూరుపేట గూడూరు తాలూకాలకు కూడా

ఒక ప్రశ్నకు జవాబుగా శ్రీ సంజీవరెడ్డి ఇట్లా చెప్పారు "అందరికీ శిస్తు

(రెండవ పుట చూడుడు)

టోల్‌గేటు పన్ను త్వరలో రద్దు

శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాదు నవంబరు 20 ప్రస్తుతం తెలంగాణాలో మోటారు బండ్లపై వసూలు చేస్తున్న టోల్ గేటు పన్నును త్వరలోనే రద్దు చెయడమూతుందని పానిక పంస్థల మంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి శాసనసభలో వెల్లడించారు

టోల్‌లో ఈ పన్ను విధించడానికి ఉన్న నిబంధనను త్వరలోనే ప్రభుత్వం రద్దు చేస్తుందని ఈలోగా ఈ పన్ను వసూలు ఆపు చేయవలసిందని పంచాయతీలకు ఉత్తర్వులు వెళ్లాయని అన్నారు అయితే, ఈ పన్ను వసూలు కంట్రాక్టర్లకు వప్పగించినచోట్ల, కంట్రాక్టుల గడువుతీరే పర్యంతం పన్ను వసూలు ఉంటుందని చెప్పారు

తుంగభద్ర మోటారుబండ్ల టోల్‌ను తెలంగాణాకుకూడా వర్తింప చేస్తామని మంత్రి తెలియజేశారు.

ఆంధ్రలో ఎరువుల ఫాక్టరీ స్థాపన

అశోక మెహతా సంఘ సూచన

న్యూఢిల్లీ నవంబరు 19 రసాయన ఎరువుల ఫాక్టరీలలో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పవచ్చునని అశోక మెహతాసంఘం సూచించినది

ఈసందర్భంలో ఆ సంఘం ఇలా సూచించినది "రెండవ ప్రణాళికలో నిర్దిష్టమైన లక్ష్యాలకు చాలతక్కువగా మాత్రమే దేశంలో రసాయన ఎరువులు లభ్యం అవుతున్నవి రసాయనిక ఎరువులు తయారుచేయడానికి దేశంలో అదనంగా ఫాక్టరీలు స్థాపించడం అవసరం వాటికి కావలసిన విదేశీద్రవ్యాన్ని సేకరించడానికి భారత ప్రభుత్వంలో కలసి వాటిని స్థాపించడానికి విదేశాల సంస్థలను ఆహ్వానించవచ్చు లేక వ్యక్తులయాజమాన్యంలో ఉన్న సంస్థలు వాటిని స్థాపించడానికి అవకాశం కల్పించవచ్చు

"బియ్యం ఉత్పత్తి చేయడంలోను, ఎరువుల వాడకంలోను ప్రధానమైన స్థానం అలంకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ అలాంటి ఫ్యాక్టరీ ఒకటి స్థాపించడానికి తగిన ప్రదేశం

ఉస్మానియా విద్యార్థులు

హైదరాబాదు, నవంబరు 19 ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు తదితర కళాశాలల విద్యార్థులు, ఏడు రోజులుగా పాటిస్తున్న సమ్మె విరమించి, ఇవాళ తమతమ తరగతులకు హాజరైనారు

శ్రీ డి ఎస్ రెడ్డిని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా నియమించడంవల్ల వీరు సమ్మెచేసినట్లు పాఠకులకు తెలిసినదే.

ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణ

11 మందితో మండలిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 20 ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణ వ్యవహారాలలో సలహా ఇచ్చేందుకుగాను 11 మంది సభ్యులతో ఒక మండలిని యేర్పాటుచేయాలని, ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు, రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు శాసనసభలో చెప్పారు

ఈ మండలిలో నలుగురు అధికారులు 7 గురు అధికారులు సభ్యులుగాను ఆరోగ్యశాఖామంత్రి అధ్యక్షులుగాను ఉంటారు

కుటుంబ నియంత్రణ విషయాలపై ప్రజలకు ఎరుకపరచే పద్ధతి, కుటుంబ నియంత్రణలో కీలక సౌకర్యాలు, మాతా శిశువు, ఆరోగ్యాభివృద్ధి పథకాల తయారీ ఈ మండలివలనే జరుగుతాయి ఈ మండలి తన సలహాలు ఇస్తుంది.

సంతాననిరోధక విషయాలలో శోధనపైకూడా సలహాలిస్తుంది

బోనస్‌లో కొంత ప్రావిడెంటు ఫండుకు

న్యూఢిల్లీ, నవంబర్ 19 పారిశ్రామిక కార్మికులకు యిచ్చే బోనస్‌లో కొంత భాగాన్ని వారి ప్రావిడెంటు ఫండుకు జమకటడంగానీ లేదా జాతీయ పొదుపు పత్రాల రూపంలోగానీ, యిబ్బందానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని సంగతి విజ్ఞప్తిచేశారు అని లోక్ సభలో శ్రీ సంగన్న అడిగిన ప్రశ్నకు, కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ అబీదాలీ, 'అవును' అని సమాధానం చెప్పారు.

ఈ పథకాన్ని నిర్బంధంగా కాకుండా వచ్ఛికంగా అమలు జరుపదలచామని, సభలోని కార్మిక ప్రతినిధులకు, శ్రీ అబీదాలీ హామీ యిచ్చారు.

అణుశక్తి కౌలసిన కుద్దమైన యురేనియం ఉత్పత్తి

యంత్రాగార నిర్మాణం 1958 జూన్ నాటికి పూర్తి అవుతుందని శ్రీ పెద్దిరెడ్డి సభలో చెప్పారు

న్యూఢిల్లీ, నవంబరు 19 అణుశక్తి కౌలసిన కుద్దమైన యురేనియం ఉత్పత్తి యంత్రాగార నిర్మాణం 1958 జూన్ నాటికి పూర్తి అవుతుందని శ్రీ పెద్దిరెడ్డి సభలో చెప్పారు.



డిస్ట్రిబ్యూటర్సు ఆంధ్ర శ్రీకృష్ణపిక్చర్స్, వీడెడ్ అండ్ సైదాం పూర్తా పిక్చర్స్
Negative rights controlled by Messers Sri KRISHNA PICTURES (H O) Visakhapatnam

విద్యార్థులు లేని కళాశాల

భోపాల్, నవంబరు 19 "పాంచీలోని జనతా కళాశాలలో ఒక ప్రధాన ఆచార్యుడు, యిదరు అధ్యాపకులు పని చేస్తున్నారు. విద్యార్థులు మాత్రం లేరు" అని మధ్యప్రదేశ్ విధాన సభలో, విద్యామంత్రి తెలియజేశారు

కృష్ణమీద వంతెనకు

హైదరాబాదు నవంబరు 19 ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 28వ తేదీన ఉదయం 11 40లకు నాగార్జునసాగరంవద్ద కృష్ణమీదవ వంతెన ప్రారంభోత్సవం చేస్తారు.

అదనపు శిస్తుకు తాలూకా ప్రాతిపదిక

సర్చార్జి బిల్లుపై చర్చ

హైదరాబాదు, నవంబరు 19 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇవ్వాళ భూమిశిస్తు (సర్చార్జి) బిల్లుపై క్లాజువారీ చర్చను ప్రారంభించింది

పదిరూపాయలకు మించి ఒకఆసామి చెల్లించే భూమిశిస్తు మొత్తంపైన అందల ఐ రీగా రూపాయకు 13 నయాపైసల నుండి 50 నయాపైసలవరకు అధనపు పన్ను విధించటం ఈ బిల్లు ఉద్దేశ్యం ఈ బిలుద్వారానే తెలంగాణా ప్రాంతంలో అమలులో వున్న వ్యవసాయ ఆదాయం పన్ను రద్దు అవుతుంది

సవరణలు, బిల్లు ఉద్దేశించినట్లు అదనపు శిస్తు వసూలును ఈ సంవత్సరం కాకుండా వచ్చే సంవత్సరం అమలు జరపాలనీ, అదనపు శిస్తును వ్యక్తిగత భూఆదాయపు పన్నుగా కాకుండా భూమిపన్నుగా కలిపి లెఖకట్టాలనీ శిస్తు మదింపుకు ఒక ఆసామికి ఒక రిజిస్ట్రీకాక, లేక రిజిస్ట్రేషన్ మండల లో వున్న భూమికి బదులు మొత్తంరాష్ట్రం లోవున్న భూమినిలెఖలోకితీసుకోవాలనీ కోరుతూ వున్నాయి

మినహాయింపు పరిమితిని పెంచాలనీ, వ్యవసాయకూలీ సంఘాలు, హరిజనులు వెనుకబడినవారి సహకార సంఘాలు పాసుచేసే భూములను పన్నుకు మినహాయించాలనీ స్థానికరిజాలు పనుపరించి జంజరుగా వుంచిన భూములను రైతుకు అతీతమైన పరిస్థితులలో పంట వేయని భూములను మినహాయించాలని కోరుతూకూడా సవరణలు వచ్చాయి.

వ్యవసాయ ఖండాల వివరాలసేకరణ ఆర్థికన్సెస్ జారీఅయిన సెప్టెంబరు 21 నేదీ పరిమితి జరిగిన బిజామీ మార్పులను శిస్తుమదింపుకు గుర్తించకూడదని అదనపు మూడాణీ పన్నును వాణిజ్యపంటలపైని ప్రత్యేకపన్నును అదనపు శిస్తు మదింపుకుండి మినహాయించాలని కూడా ప్రతిపక్షం సవరణద్వారా కోరారు

నూరు రూపాయలకు మించి భూమి శిస్తు చెల్లించే భూములపై అదనపు శిస్తును రెట్టింపు చేయాలని కోరుతూ వున్న రెండు సవరణలను సభాపతి త్రోసివేశారు అయితే రివిన్యూమంత్రి శిస్తు మదింపుకు రివిన్యూ ఫీర్కాకు బదులు తాలూకాను ప్రాతిపదికగా తీసుకొనడానికిలింగా మరతును మార్పు చేశారు

మొత్తం మరతును ఓటుకుపెట్టగా అనుకూలంగా 70 ప్రతికూలంగా 88 ఓట్లు వచ్చాయి మరతును సభ ఆమోదించింది

1 వ తరగతి మొదలు S. S. L. C మెట్రిక్ వరకు హిందీ, నృత్యం, సంగీతము నేర్చుకోవలెనంటే నేడే చేరండి బోధలు గలదు శ్రీ జగదీష్ గురుకుల విద్యాలయం విజయవాడ 2.

స్టాకువద్ద లభించును

పూర్తిగా మూయబడి పంకాచేయల్ దనంపొంజే దిగుమతిచేయబడిన ఎలెక్ట్రిక్ మోటార్లు సింగిల్ ఫేజ్ వి, 3 ఫేజులవి 80 హా ప వరకు లభించును వివరములకు మెసర్సు మద్రాసు ఇంజనీరింగ్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్, 11 లింగి చెట్టివీధి, మద్రాసు-1

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

ది 17-12 57 పాయంకాలం 4 గంటల వరకు శ్రీ ధనశేశ్వరం సూపరింటెండింగ్ యింజనీరు వారి ఆఫీసులో రాజమండ్రిపద్ద యున్న ధనశేశ్వరములో 100 వ తి గృహములు నిర్మించుటకు నీలు వేసిన టెండర్లు తీసికొనబడును

ఇందులకు ధరావత్తు రూ 7700/- మొత్తం చలానా పూర్వకముగా స్టేట్ బ్యాంకిలోగాని లేదా హెడ్ పోస్టాఫీసు రెజిస్ట్రేటివ్ యింజనీరు వారి దేరీయోలో యున్న సబ్ ట్రెజరీలోగాని కట్టవలెను

పూర్తి వివరములు కలిగిన టెండరు పెడ్యూలు గోదావరి హెడ్ వర్క్సు రెజిస్ట్రేటివ్ యింజనీరు వారి పేర ఎ డబ్లియు డి 8 అదర్ రెమిటెన్సు"కు రూ 8 16 లు చలానాకట్టి దరఖాస్తు పెటిక వారలకు ది 2-12 57 నుండి యివ్వబడును ఈ సొమ్ము తే పరిస్థితులలోనూ, వాపస్ యివ్వబడదు

సూపరింటెండింగ్ యింజనీరు,
ధనశేశ్వరం వర్కులు



శ్రీ వెనిగళ్లు వెంకటప్పయ్య
- సుప్రసిద్ధ పశువైద్యులు

కృష్ణాజిల్లా, ఇందుపల్లి గ్రామ కావురస్తులు ప్రఖ్యాత పశువైద్యులు, శ్రీ వెనిగళ్ల వెంకటప్పయ్యగారు స్వగ్రామమందు 12వ తేదీ రాత్రి హఠాత్తుగా మరణించిరి వారి వయస్సు 72 వ సంవత్సరములు

రాష్ట్రవార్తలు

వరంగల్లు

పాసవి గ్రంథాలయంలో హిందీ ప్రేమికులు హిందీమహాకవి బుహారీలాల్ వర్ధంతి సభ జరిపారు శ్రీయుతులు చతుర్వేది లక్ష్మణరావు, రవీంద్ర, సంపత్కుమార, వీ వి వరసింహారావు, ప్రమోదకుమార్ లాలే వెంకటేశ్వరరావు మొదలైనవారు మాట్లాడారు శ్రీ రవీంద్ర లెహరీలాల్ రచించిన కొన్ని దోహాలను చదివి వినిపించారు

ఏలూరు

పౌరసత్వపు చట్టాలు ప్రభుత్వం జాతీయం చేయబోతున్నదనే ప్రకటన పొరుగు తీసుకొని, ముద్రణ కార్యాలయాలలో కార్మికులనుతొలగిస్తూ తాఖీదులు జారీ చేస్తున్న యజమానులదర్యలను ఖండిస్తూ జాతీయ ముద్రణ కార్మికసంఘం కార్యవర్గం తీర్మానించారు.

అత్తిలి

పంచాయతీసభ్యులుగా శ్రీ బండి వీరరాఘవులు యెన్నికైనారు సత్తిరాజు వెంకట్రావు చనిపోవడంవలన యీ ఉపయెన్నిక జరిగింది

మారుటేరు

పాలని సహకార అర్బన్ బాంకు మహాజన సభ గతనెల 28 నేదిన వెలగలకొండారెడ్డి అధ్యక్షతన జరిగినది పాలకవర్గం సభ్యులుగా తోలేటి ఆంజనేయులు, గాదె విశ్వనాథం, వెలగలకొండారెడ్డి, చిర్లి జనార్దనరెడ్డి, సత్తి సత్యం, చుక్కన వనమరాజు, కర్రి వెంకటరెడ్డి, కొడవటిసూర్యనారాయణ గారలను ఎన్నుకున్నారు. ఈబ్యాంకును పరిపర సంఘాలతో కలిపి విశాల సహకార సంఘంగా మార్చాలని తీర్మానించారు.

చర్ల

ప్రాతిపదిక పాఠశాల ఆధ్యర్యాన సభ జరిగినది శ్రీ వకుళాభరణం రామయ్య అధ్యక్షతవహించారు. శ్రీ రాఘవయ్య మాట్లాడుతూ హిందీ నేర్చుకునే సులభ పద్ధతులు, మండలి వివరములు తెలిపారు దక్షిణభారత హిందీప్రచార సభ పరీక్షలకు హాజరుకాగోరే వారికి ఉచిత విద్యాబోధన ప్రారంభించారు

తణుకు

పశ్చిమగోదావరిజిల్లా హరిజన వెనుకబడిన జాతుల వసతిగృహాల మేనేజర్ల సంఘం సర్వసభ్యసమావేశంలో శ్రీ బి గోవిందరెడ్డిని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

ఉప్పుగుండూరు

బోర్డు ఉన్నత పాఠశాల పారస్వత సంఘ అధ్యర్యాన, ఐక్యరాజ్యసమితి వార్షిక దినోత్సవం జరిగింది ప్రధానోపాధ్యాయులు శ్రీ బి జానకిరామయ్య అధ్యక్షతవహించారు. ఐక్యరాజ్యసమితి స్థాపనోద్దేశ్యములను, సాధించిన విజయాలను గూర్చి శ్రీయుతులు, యం వి శివరామయ్య, వై మంగపతిరావు మొ వి ప్పారావు, ప్రసంగించారు

మదనపల్లి

గోసంవర్ధన దినోత్సవం పశువైద్యశాల ఆవరణలో జరిగినది ఈ సందర్భంలో పశువుల ప్రదర్శనం, వ్యవసాయ ప్రదర్శనం ఏర్పాటుచేశారు సాయంత్రం పంచాయతీ ఆవరణలో శ్రీ ఆర్ రెడ్డప్పనాయుడు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో, పశువైద్యుడు నారాయణరెడ్డిగారు పశుసంపద దేశ సౌభాగ్యానికి ఎలా తోడ్పడేదీ వివరిస్తు రైతులు వీటిని ఎక్కువ శ్రద్ధతో పెంచ త్రోందవలెనని వుద్బోధించారు. శ్రీ టి రాఘవన్ ఉత్తమశ్రేణి పశువులకు, బహుమతులు పంచిపెట్టారు విలువైన వ్యవసాయ పరికరాలు, 27 మందికి బహుమతులు యిచ్చారు.

అనకాపల్లి

రిక్రియేషన్ క్లబ్బు యీ నెల 1 వ శ్రీ ఆర్ సుబ్బయ్య ప్రారంభించారు శ్రీ వి వి రమణ అధ్యక్షతన వహించారు శ్రీ జాడి భోగలింగం నాయుడు వందనసమర్పించారు

అవనిగడ్డ

దివిసీమ భారత సేవక సమాజం అధ్యర్యాన ఏర్పాటయిన అభివృద్ధి సంఘం యీ నెల 4 వ శ్రీ పేమూరి నారాయణమూర్తి అధ్యక్షతన సమావేశమై గ్రామాభివృద్ధిగా నెలకొల్పిన విస్తరణ కేంద్రానికి ప్రజాసహకారం సాధించాలని నిశ్చయించారు. సంఘ అధ్యక్షులుగా శ్రీ పక్కపట్ల బాబూరావును, కార్యదర్శిగా శ్రీ టి వి కోటేశ్వరరావును ఉపాధ్యక్షులుగా శ్రీ పర్వారి సోమేశ్వరరావును ఎన్నుకున్నారు

గవరవరం

గోపాలపురం జాతీయ విస్తరణ కేంద్రం అధ్యర్యాన గతనెల 29 నుంచి 31 వరకు పశు ప్రదర్శన జరిగింది శ్రీ జి రాయపరాజు ప్రారంభం చేశారు శ్రీ యు సీతా మహాదేవరావు మాట్లాడుతూ పశుసంపద అభివృద్ధి పరంపరతో, పట్ల రైతులు ఎక్కువ శ్రద్ధ వహించాలని కోరారు శ్రీ రాజా రాఘవరాజు చివ రంగరాజు బహుమతులు పంచారు శ్రీ యం సీతా మహాదేవరావు వందనసమర్పించారు

పెరవలి

గ్రామ పంచాయతీకి శ్రీ బట్ల శ్రీరామమోగయ్య శ్రీ కడలి వెంకన్న శ్రీ తెలగారెడ్డి కృష్ణమూర్తి ఎన్నికయినారు

కొమెరపూడి

శ్రీ కొల్లిమర్ల వీరారామయ్య అగ్రహారం తన రంగాగారి జన్మదినోత్సవ జరిగింది ఉదయం శ్రీ జంగాలపతిరెడ్డి జెండా ప్రతిష్ఠించారు శ్రీ కూరపాటి మస్తాను ప్రార్థనచేశారు శ్రీ మన్నవ అప్పారావు చౌదరి శ్రీ బదూరి వీరారెడ్డి శ్రీ కోయ వెంకటరమణయ్య శ్రీ ఆరికపూడి సుబ్బారెడ్డి రంగాగారి జీవిత విశేషములను గూర్చి మాట్లాడారు శ్రీ యర్రా కృష్ణమూర్తిచౌదరి వందన సమర్పణ చేశారు

చల్లపల్లి

రావెన్యూబోర్డు ప్రథమ పాఠ్యులు శ్రీ వి వి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన పాదుపు ఉద్యమ సభ యీనెల 18 న జరిగింది జిల్లాకలెక్టరు శ్రీ ఎ చంద్రశేఖర్ ఉద్యమ లక్ష్యాలు వివరించారు శ్రీయార్లగడ్డ శివరామప్రసాదు బహుమతులు 10 వేలు విలువగల పొదుపు పత్రాలు కొన్నారు శ్రీ చంద్రమౌళి విద్యాసాగరయ్య, శ్రీ మీర్ గయాసరాజుద్దీన్ కూడా పత్రాలు కొన్నారు వాగ్దానాలు చేసినవారిపేర్లను శ్రీ యం వీ లూర్ చదివారు

ఆరుగొలను

పొదుపు ఉద్యమసభకు శ్రీ జె ఎస్ రాజేంద్రఅధ్యక్షతవహించారు ఉద్యమ ప్రయోజనాలను అధ్యక్షులు వివరిస్తూ ప్రజాసహకారానికి విజ్ఞప్తి చేశారుకి మాధ్యమిక పాఠశాల విద్యార్థులు ఝాన్సీలక్ష్మి బుర్రకథ గానంచేశారు

మంగళగిరి

చినకాకానిలోని హరిజనవాడలో ప్రాథమిక పాఠశాలకు శ్రీ కె అప్పారావు ప్రారంభం చేశారు శ్రీ టి లక్ష్మయ్యనాయుడు పతాకం ఎగురవేశారు శ్రీ కె రామారావు అధ్యక్షతన వహించారు. శ్రీ సుబ్బరం వెంకటేశ్వరరావు హరిజనులకు సౌకర్యాలు కావాలంటే వారిలో ఐక్యత, కార్యదీక్ష, అవసరమని చెప్పారు శ్రీ అప్పారావు శ్రీ లక్ష్మయ్యనాయుడు, మాట్లాడారు

మారుటేరు

బోర్డు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు డి. రాజలింగంగారు పదవీవిరమణ చేస్తున్న సందర్భంలో శ్రీ తోలేటి సత్యన్నారాయణమూర్తి అధ్యక్షతన విద్యార్థులు సభ జరిగింది పిన్నమరాజురావు మూర్తిగారు సభను ప్రారంభించారు శ్రీ వెలుపలి వీరరాజు వారి ప్రతిభను కొనియాడుతూ ఉపాధ్యాయులు తమ సంఘాలను బలపరచుకోవాలనీ, తమ హక్కులకై పోరాడుతూ విద్యుక్తధర్మాలను చక్కగా నిర్వర్తించాలని కోరారు శ్రీ రామచంద్రరావు ఉపాధ్యాయబృందం తరపున ఒక కాశ్మీర్ శాలువను, విద్యార్థుల తరపున ఒక రజతపాత్రను బహూకరించారు. శ్రీ కె వి సుబ్బారాయుడు మార్యారావు పుపన్యసించారు రాజలింగంగారు తమకృతజ్ఞత తెలిపారు ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజలింగం వందనము అర్పించారు

పోలాకి

విద్వాన్ మిరియపల్లి సత్యనారాయణగారికి గ్రామస్థులు యీనెల 10 వ సన్మానం చేశారు శ్రీ రాగంటి గోపాలకృష్ణ అధ్యక్షతన వహించారు శ్రీయుతులు భాష్యం అప్పలాచార్యులు ఆనందరావు, నరసింహారావు, కె వి సుబ్బారావు, కె శ్రీనివాసరావు, శ్రీరాములు నాయుడు, కర్రి సాంబమూర్తి కరిమి నారాయణప్పలనాయుడు ప్రసంగిస్తూ శ్రీ సత్యనారాయణ కవితాశక్తిని ప్రశంసించారు

జనగాం

భారతీయ జనసంఘ పటణశాఖ సమావేశం శ్రీ యస్ కె నరసింహారావు అధ్యక్షతన జరిగినది కార్యవర్గం ఎన్నుకున్నారు అధ్యక్షులు శ్రీ పబ్బా పుల్లయ్య ఉపాధ్యక్షులు శ్రీ లగిశెట్టి చంద్రయ్య కార్యదర్శి - శ్రీ కళవకూరస్వామి సంయుక్త కార్యదర్శి శ్రీ బాగబండి సుదర్శనం కోశాధికారి - శ్రీ మూశెట్టి చంద్రయ్య సభ్యులు శ్రీ మంది

శ్రీకాకుళం

శ్రీ సుంకర దాలయ్య మహాలక్ష్మమ్మ స్మారకానికి శ్రీ పసగాడ సూర్యనారాయణ యీ నెల 12 వ ప్రారంభం చేశారు శ్రీ కుంకర బాలకృష్ణమ్మ స్మారకానికి సంబంధించిన వివరాలు తెలిపారు శ్రీయుతులు బరాటం వెంకటరమణయ్యశెట్టి, బుచ్చిబాబు, ఈశ్వర సత్యనారాయణశర్మ గారలు వుపన్యసించారు

బచ్చన్నపేట

ఆంధ్ర విజ్ఞానాభివర్ధనీ ఉన్నత పాఠశాల విద్యార్థుల సంఘానికి శ్రీ భుజంగరావు అధ్యక్షులుగను శ్రీ యస్ రామిరెడ్డి కార్యదర్శిగను, శ్రీ వి కటరెడ్డి సహాయ కార్యదర్శిగను శ్రీ బి భోజరెడ్డి కోశాధికారిగను ఎన్నికైనారు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ వి హనుమంతరావు అధ్యక్షతన సమావేశమై శ్రీ డి లక్ష్మీపతిరావును కార్యదర్శిగ, శ్రీ జి వి సుబ్బారావు సహాయ కార్యదర్శిగ, శ్రీ ఎ రామచంద్రరావు కోశాధికారిగ ఎన్నుకున్నారు ప్రధానోపాధ్యాయులైన శ్రీ వి హనుమంతరావు నాయకత్వాన 119 విద్యార్థులు 11 మంది ఉపాధ్యాయులు కలిసి 8 మైళ్ళ దూరంలోనున్న కొలనుపాక అనే పుణ్యస్థలానికి విహారయాత్రగా వెళ్ళి ప్రఖ్యాత జైనదేవాలయం సోమేశ్వర దేవాలయం సందర్శించారు

నెహ్రూ జన్మదినోత్సవాలు

కొత్తగూడెం

మిత్రకళాసమితి అధ్యర్యాన 14 వ తేదీన ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం జరిగింది సభకు బొగ్గు గనుల డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎల్ ఆర్ శర్మ అధ్యక్షతన వహించారు శ్రీయుతులు ఎస్ భాస్కరాచార్యులు, ఎస్ నారాయణరెడ్డి, ఎ సత్యనారాయణ శ్రీ నెహ్రూ జీవిత విశేషాలు తెల్పారు సమితి నాటకబృందం "సమర్పణ" అనే ఏకాంక నాటిక ప్రదర్శించారు డిప్యూటి కలెక్టరు శ్రీ భూపాలరావు నటకులను అభినందించారు సింగరేణిగని కార్మికుల సంఘంతరపున కార్యదర్శి సమితికు 100 నిరాశం అందచేశారు శ్రీ కె రాఘవరావు వందనసమర్పణం చేశారు

ఖమ్మం మెట్టు

పట్టణంలోని వివిధ పాఠశాలల బాల బాలికల పురవీధులలో ఊరేగారు పాఠశాలల నిర్వాహకులు ఆటలపోటీలు పెట్టి గెలుపొందినపిల్లలకు బహుమతులు పంచిపెట్టారు బహుళారసాధక పాఠశాల ఆవరణలోనూ, విజ్ఞాన నికేతన గ్రంథాలయంలోనూకూడా బహిరంగ సభలు జరిగాయి ఉపాధ్యాయులు, పురప్రముఖులు శ్రీ నెహ్రూ జీవిత విశేషాలను వివరించి, బాలబాలికలు ఆయనను ఆదర్శంగా పెటుకోవాలని సలహాలిచ్చారు

మారుటేరు

ఉన్నత పాఠశాల విద్యార్థులు నగర సంకీర్తనంచేసి పాఠశాల ఆవరణలో సమావేశమయ్యారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్ సత్యనారాయణ జాతీయపతాకాన్ని ఎగురవేసి సభకు అధ్యక్షతవహించారు శ్రీ గోపరాజు కంభిరాజు పంతులు సమీకృత ఆహారాన్నిగూర్చి, బాలుర ఆహార, విశ్రాంతి నియమాలనుగూర్చి వివరించారు. శ్రీ వి వీర్రాజు ప్రధాని శ్రీ నెహ్రూవాయకత్వ లోని విశిష్టతను తెల్పారు హిందీ ప్రేమీ మండలి అధ్యర్యాన కూడా ఉత్సవం జరిగింది శ్రీ వి రామానుజయ్య అధ్యక్షతవహించారు పలువురు ప్రముఖులు ప్రసంగించారు శ్రీ జి అప్పలరాజు వందన సమర్పణం చేశారు

అనకాపల్లి

నిదానం దొడ్డిప్రాథమికపాఠశాలలో శ్రీ వి వి రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు శ్రీ కె అచ్యుత రామారావు అధ్యక్షతన సభ జరిగింది శ్రీయుతులు రమణ, ఎస్ జగయ్య శ్రీ నెహ్రూ జీవిత విశేషాలను దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు బాలబాలికలు ఊరేగింపులో పాల్గొన్నారు

నరసాపురం

బాలానంద సంఘం ఆవరణలోనూ, బోర్డు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోనూ ఉత్సవాలు జరిగాయి బాలానంద సంఘం ఆవరణలో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు ఆసిస్టెంట్ కలెక్టరు శ్రీ ఎస్ కె సింగు అధ్యక్షతన సభ జరిగింది శ్రీయుతులు డి రాఘవేంద్రరావు, ఎ వెంకటాయుడు చిరంజీవి పాప శ్రీ నెహ్రూ జీవిత విశేషాలను తెల్పారు బాల బాలికలు వినోద కార్యక్రమాలు నిర్వహించారు ప్రాథమికోన్నతపాఠశాలలో శ్రీ కె సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది శ్రీ వి సుబ్బారాయుడు ప్రసంగించారు ఆటల పోటీలలో గెలుపొందినవారికి సభాధ్యక్షుడు బహుమతులు పంచిపెట్టారు శ్రీ ఎస్ సూర్యనారాయణ వందన సమర్పణం చేశారు

కుంచనపల్లి

కాజేపల్లిగూడెం ఆదర్శ మహిళా సంస్థ అధ్యర్యాన శ్రీమతి పసల తులసమ్మ అధ్యక్షతన ఈనెల 11 న వనమహోత్సవం జరిగినది శ్రీమతి గోరింట అన్నపూర్ణమ్మ, ఇంకా పలువురు మహిళలు పాల్గొన్నారు

తెనాలి

టిక్కెట్ లేకుండా ప్రయాణం చేస్తూ రైలులో పరకుల అమ్మకం జరిగిస్తున్న నేరానికి అబుల్ కరీం పై 2 కూపాల కలిగి శిక్షనురు 20 జుల్మానా గౌరవ రైల్వే మేజస్ట్రేటు శ్రీ టి సుబ్రహ్మణ్యం విధించారు

చంపాడు

రంగాగారి జన్మదినోత్సవ సభకు శ్రీ కన్యధార కోటయ్య అధ్యక్షత వహించారు శ్రీ వీరమాచ సేని వెంకటామయ్య ప్రభృతులు రంగాగారి జీవిత సేవను ప్రశంసించారు మాట్లాడారు

భావదేవరపల్లి

బాగాయలంక అభివృద్ధి కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంలో సభ జరిగినది శ్రీ భోగాది అప్పారాయుడు పతాకోత్సవ చేశారు శ్రీయుతులు నుండెలి వెంకట్రామయ్య, వి. వి రమణారావు టి వరసి హాచార్యులు అవుల సుబ్బారావు పి భావదాచార్యులు ప్రసంగించారు శ్రీ కె కృష్ణమూర్తిశాస్త్రి హరికథ చెప్పారు

రొంతులపూడి

ఫీంక్లలోని ప్రాథమిక పాఠశాలల వస్తు ప్రదర్శనోత్సవానికి యీనెల 2 వ ప్రారంభం జరిగింది చిత్రిక వేషధారణ వినోద ప్రదర్శనలు, జరిగినవి.

ఆకివీడు

పట్టణ కాంగ్రెసు, యువజన కాంగ్రెసు అధ్యర్యాన జరిగిన ఉత్సవంలో జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం శేషగిరిరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి వెంకటసుబ్బారావు ప్రధాని చిత్రపటానికి పూలహారాలు వేశారు ఎల్లలకు పప్పుబెల్లాలు పంచిపెట్టారు మధ్యాహ్నం శ్రీ పి వెంకటసుబ్బారావు పిల్లల కార్యక్రమాన్ని ప్రారంభించారు సభకు శ్రీ ఎస్ సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు శ్రీ పి అరవాలురావు ప్రసంగించారు రాత్రి జవహర్ చౌక్ లో బహిరంగసభ జరిగింది శ్రీయుతులు శేషగిరిరావు, ఎం నారాయణమూర్తి ప్రధాని జీవిత విశేషాలను వివరించి ఆయనకు దీర్ఘ ఆయురారోగ్యాలు కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు శ్రీ త్యాగరాజదేవరాలు 'ఛత్రపతి శివాజీ' బుర్రకథ చెప్పారు

మంగళగిరి

ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి రత్నం, లూథరన్ ప్రాథమికోన్నత బాలికల పాఠశాల ఆవరణలో శ్రీమతి జె సుధర్మన్ జాతీయ జండాలు ఎగురవేశారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు సాయంత్రం జాతీయ విస్తరణ కేంద్రం అధికారి శ్రీ టి లక్ష్మయ్య అధ్యక్షతన సభ జరిగింది శ్రీ ఎస్ వి కె శాస్త్రి, శ్రీమతి శ్యామలారెడ్డి ఉత్సవ ప్రాముఖ్యాన్ని తెల్పారు పాఠశాల బాలికలు తీయారు చేసిన పటము, అల్లికవస్తువులను ప్రదర్శించారు శ్రీమతి సువార్తన వందనసమర్పణం చేశారు

కోపెలకుంట్ల

తాలూకాలోని వివిధపాఠశాలల బాల బాలికలు ఇక్కడ సమావేశమై ఉత్సవం జరుపుకున్నారు పాఠశాలల డిప్యూటి ఇన్స్పెక్టరు శ్రీ ఎ కోటేశ్వరరావు అధ్యర్యం వహించారు ప్రభాకభేరీలో కార్యక్రమం ప్రారంభమైంది బోర్డు ఉన్నతపాఠశాలల ఆవరణలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె అంకిరెడ్డి పతాకోత్సవం జరిపారు పిల్లలఆటల కార్యక్రమాన్ని శ్రీ వి రామస్వామిరెడ్డి ప్రారంభించారు ఆరోగ్యశాఖ ఇన్స్పెక్టరు శ్రీలక్ష్మీరెడ్డి బాలబాలికలకు పాలు పంచిపెట్టారు తదుపరి బాలలు తయారుచేసిన వస్తువులను ప్రదర్శించారు సాయంత్రం శ్రీ అంకిరెడ్డి అధ్యక్షతను బహిరంగసభ జరిగి ది శ్రీయుతులు గోపాలకృష్ణయ్య జి బాలకృష్ణయ్య, ఎం మాణ్యం ప్రసంగించారు బాలబాలికలు విశేష కార్యక్రమాలు నిర్వహించారు

యలమంచిలి

వివిధ ప్రాథమికపాఠశాలల బాల బాలికలు ఉదయం పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ శ్రీహరి రాయ కళ్యాన పురవీధులలో ఊరేగారు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జండాచౌక్ వద్ద సమావేశమయ్యారు శ్రీ వి సుబ్బారావు జాతీయగీతాలు పాడారు సాయంత్రం వీరు రాయుడు చలన చిత్రమందిరంలో పిల్లలకు ఉచితంగా చిత్రం చూపారు

గుత్తి

హిందీ ప్రేమీమండలి ఆవరణలో శ్రీ జి రామకృష్ణయ్య అధ్యక్షతన సభ జరిగింది శ్రీయుతులు పి నీలకంఠరామయ్య జయదేవశర్మ, వి పి నాగేశం ప్రధాని జీవితవిశేషాలు తెల్పి, ఆయనకు ఆయురారోగ్యాలు అధికం కావాలని భగవంతుని ప్రార్థించారు

ప్రొద్దుటూరు

ప్రాతిపదిక శిక్షణ పాఠశాలలో జరిగిన ఉత్సవంలో ఆదర్శపాఠశాల బాల బాలికలు పాల్గొన్నారు చిరంజీవి విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేసింది శ్రీ వై సూర్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది శ్రీయుతులు వి సుబ్బన్న శాస్త్రుల్, వి పి వెన్న రాయుడు ప్రధాని జీవిత చరిత్రను వివరించారు విద్యార్థులు వినోద కార్యక్రమాలు నిర్వహించారు హోమ్స్పేట ప్రాథమిక పాఠశాలలో శ్రీ పార్థసారథి నాయకత్వాన రెడ్ క్రాస్ సంఘ సభ్యులు పతాకవందనం చేసి ఆటలలో పాల్గొన్నారు శ్రీయుతులు ఎం సుబ్రహ్మణ్యం, సి మునిరెడ్డి, శ్రీమతులు ఎస్ రమామణమ్మ, జి నారాయణమ్మ ప్రసంగించారు ప్రభుత్వ కాలేజీ పాఠశాలలో విద్యార్థినులు ఆటలపోటీలలో పాల్గొని బహుమతులు పొందారు

టిటాఘర్

మండల కాంగ్రెసు సంఘం అధ్యర్యాన కాంగ్రెసు కార్యాలయంవద్ద ఉత్సవం జరిగింది బెంగాలీవారు ఆంధ్రులు, ఉత్కళులు, మహమ్మదీయులు మొదలైనవారు పాల్గొన్నారు ప్రముఖులు శ్రీ నెహ్రూ గుణగణాలను ప్రశంసించారు దేవాలయాలలో ప్రధానికి దీర్ఘ ఆయురారోగ్యాలు సమకూరాలని ప్రార్థనలు జరిగాయి నిరుపేద ఆంధ్రజన సేవాసంఘ భజనమందిరంలో మూడురోజుల పాటు భజనలు ఏర్పాటు చేశారు ఆదర్శ విద్యాలయం, ఆంధ్ర కెల్విన్ విద్యాలయం మొదలైన సంస్థలలో కూడా ఉత్సవాలు జరిగాయి ఆంధ్రజన సేవాసంఘం 17 వ తేదిన పేదలకు అన్నదానం చేసింది

బందరు

బోర్డు హిందూబాలుర ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఉత్సవంలో మాజీ ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి వి ఎస్ సంగీతరావు శ్రీ నెహ్రూ జీవితచరిత్రను వివరించారు శ్రీ మండవల్లి సత్యనారాయణ పరిపాలనా చేయించిన మిఠాయిని జిల్లా ఆరోగ్యశాఖాధికారి పిల్లలకు పంచిపెట్టారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె సక్కుబాయి వందన సమర్పణం చేశారు ఇంగ్లీషుపాలెం మూకాంబికసంరక్షణ కేంద్రంలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె నరసింహారావు అధ్యక్షతన బాలబాలికలదినోత్సవం జరిగినది శ్రీయుతులు కె వి శ్రీనివాసన్, చిట్టా బాలకృష్ణశాస్త్రి, కె అంజనేయులు, రాళ్లపల్లి అచ్యుతరామయ్య ప్రసంగించారు శ్రీమతి సరోజ చంద్రశేఖర్ బాలలకు తీపివస్తువులు పంచిపెట్టారు శ్రీ కె బాలదండ్రరావు వందన సమర్పణం చేశారు

గుడివాడ

కళాశాల చారిత్రక సమితి అధ్యర్యాన ఉత్సవం జరిగింది శ్రీ వేదం రామప్రభువు అధ్యక్షత వహించారు శ్రీయుతులు వి శ్రీరాములు, ఎ వి వి సుబ్బారావు, వి హెచ్ రామారావు జి లక్ష్మణరావు కుమారి వి అన్నపూర్ణ మొదలైనవారు ప్రసంగించారు శ్రీ కె దేవదాసు వందన సమర్పణం చేశారు

సామర్లకోట

వివిధ పాఠశాలల బాలబాలికలు ఉదయం బహుళారసాధక పాఠశాల ఆటస్థలంలో సమావేశమయ్యారు శ్రీ కె సోమసుందరశాస్త్రి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు తదుపరి విద్యార్థులు పురవీధులలో ఊరేగారు సమాజ సదాచార కేంద్రంలో బహిరంగసభ జరిగింది కాంగ్రెసు కార్యకర్త శ్రీ ఎ పత్యేశ్వరశర్మ శ్రీ నెహ్రూ గుణగణాలను వివరిస్తూ ఆధునిక ప్రపంచ లో ఆయన నిజమైన కర్మయోగి అన్నారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు రామాలయంలో పేదలకు అన్నదానం జరిగింది

పెద్దాపురం

బాలసంఘం ఆధ్యర్యాన ఉదయం పతాకోత్సవం జరిగింది బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టారు శ్రీ వి సి సత్యనారాయణ అధ్యక్షతను బహిరంగసభ జరిగింది శ్రీయుతులు పరపాల రావు, చంద్రరావు ప్రసంగించారు ఒక బాలుడు ప్రధాని వేసుకు నే దుస్తుల వంటి దుస్తులను ధరించి సభికులకు వినోదం చేకూర్చాడు

సాహిత్య అకాడమీ రభస

గుంటూరు నవంబరు 18 గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల ఆంధ్ర పూర్వపత్ర సమితి అధ్యర్యాన యిటీవల ఒక సమావేశం జరిగింది శ్రీ వి కృష్ణారావు 'నాగార్జునుడు గురించి మాట్లాడారు ('ఆంధ్ర పత్రిక'లో వివరాలు ప్రచురించారు) అదేసభలో సమితి కార్యదర్శి శ్రీ ఎన్ ఇన్నయ్య సభా అధ్యక్షులు శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ లోకపై 'భద్ర' వాక్యములు ములు ఎలికిరి కరకరుతానయాయులు 'మిథ్య వాదానికి హేతువినిరూపణ చేయాలని కోరిరి తదుపరి అకాడమీ ప్రస్తావనతెచ్చి, 'తగిన ప్రాతినిధ్యము లేక ఏదో వుదేశములలో పెట్టిన సాహిత్య అకాడమీన

కృష్ణాజిల్లాలో బస్సురవాణా

ప్రభుత్వపు బస్సులు రిగేమార్గాలు

హైదరాబాదు నవంబరు 19 — కృష్ణాజిల్లాలో ప్రస్తుతం వ్యాపారస్థుల బస్సులు నడిపే మార్గాలలో 66 మార్గాలను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఆ మార్గాలలో 17 మార్గాల వివరాలను 19 వ తేదీ పత్రికలో ప్రచురించాము.

మిగతా మార్గాలు ఇవి

విజయవాడ—నూజివీడు గన్నవరం తేలప్రోలు హనుమాన్ జంక్షన్ మీదుగా 41 మైళ్లు బస్సులు 5 రోజూ రానూపోను 16 సార్లు తిరుగుతాయి

నూజివీడు—హనుమాన్ జంక్షన్, 14 మైళ్ళు తిరిగేబస్సు 1 రోజు రానూ పోనూ ఆరుసార్లు తిరుగుతుంది

మచిలీపట్నం—నూజివీడు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా 51 మైళ్ళు బస్సులు 6 రోజూ అటూ ఇటూ 12 సార్లు తిరుగుతాయి

మచిలీపట్నం — మైలవరం - గుడివాడ హనుమాన్ జంక్షన్ నూజివీడు మీదుగా 72 మైళ్ళు బస్సులు 2 రానూపోనూ పాలుగుసార్లు తిరుగుతాయి

మచిలీపట్నం - ఏలూరు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా మారం పాడవు 51 మైళ్లు 40సార్లుతిరుగుతాయి ఇందులో 3 ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు.

ఏలూరు- గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా 28 మైళ్లు బస్సులు 8 రోజూ 12 సార్లు తిరుగుతాయి

మచిలీపట్నం- గుడివాడ 22 మైళ్లు 1 బస్సు రోజూ 4 సార్లు తిరుగుతుంది

మచిలీపట్నం- పోలుకొండ గుడివాడ మీదుగా- 80 మైళ్లు 1 బస్సు రోజూ పాలుగుసార్లు తిరుగుతుంది

గుడివాడ- పోలుకొండ 8 మైళ్లు 1 బస్సు రోజూ 4 సార్లు తిరుగుతుంది

ఏలూరు - పోలుకొండ హనుమాన్ జంక్షన్ గుడివాడమీదుగా 36 మైళ్ళు 1 బస్సు రోజూ 4 సార్లు తిరుగుతుంది

ఏలూరు- దోకిపర్రు హనుమాన్ జంక్షన్ గుడివాడమీదుగా 40 మైళ్ళు 2 బస్సులు రానుపోనూ 4 సార్లు తిరుగుతాయి

గుడివాడ దోకిపర్రు 12 మైళ్ళు 2 బస్సులు రోజూ పాలుగుసార్లు తిరుగుతాయి

ఏలూరు- మైలవరం హనుమాన్ జంక్షన్ నూజివీడుమీదుగా 45 మైళ్ళు 2 బస్సులు రోజూ 4 సార్లు తిరుగుతాయి

ఏలూరు - మైలవరం హనుమాన్ జంక్షన్ నూజివీడుమీదుగా 45 మైళ్లు 2 బస్సులు రోజూ పాలుగుసార్లు తిరుగుతాయి.

ఏలూరు-నూజివీడు హనుమాన్ జంక్షన్ మీదుగా 21 మైళ్ళు 2 బస్సులు రోజూ ఎనిమిదిసార్లు తిరుగుతాయి

విజయవాడ గన్నవరం 12 మైళ్ళు 2 బస్సులు రోజూ 4 సార్లు తిరుగుతాయి

చిటేవగర్ కాళేశ్వరరావుమార్కెట్ నుంచి రామవరప్పాడువరకూ 8 మైళ్లు 5 బస్సులు రోజూ 20 సార్లు తిరుగుతాయి

కాళేశ్వరరావు మార్కెట్ నుంచి రామవరప్పాడు వరకూ 6 మైళ్ళు 5 బస్సులు రోజూ 20 సార్లు తిరుగుతాయి

రామవరగర్ - ఎనికేపాడు 6½ మైళ్ళు 1 బస్సు 24 సార్లు తిరుగుతుంది

విజయవాడ రైలుస్టేషన్ - ఎనికేపాడు 6½ మైళ్ళు 1 బస్సు రోజూ 24 సార్లు తిరుగుతుంది

చిటేవగర్ - సత్యనారాయణపురం 5 మైళ్ళు, 8 బస్సులు 80 సార్లు తిరుగుతాయి.

వయవారం - నున్న 12 మైళ్ళు రోజూ 24 సార్లు తిరుగుతాయి

మచిలీపట్నం - కైకలూరు - బంటుమిల్లి ముదినేపల్లిమీదుగా 45 మైళ్ళు రెండుబస్సులు రోజూ 4 సార్లు తిరుగుతాయి

మచిలీపట్నం - గుడివాడ బంటుమిల్లి ముదినేపల్లిమీదుగా 39 మైళ్ళు బస్సులు పాలుగు 12 సార్లు తిరుగుతాయి

గుడివాడ-గురజ 9 మైళ్లు 1 బస్సు రోజూ పాలుగుసార్లు తిరుగుతుంది

మచిలీపట్నం బంటుమిల్లి 18 మైళ్లు 2 బస్సులు 16 సార్లు తిరుగుతాయి

గుడివాడ - ఆకివీడు ముదినేపల్లి ఉప్పులేరు 88 మైళ్ళు బస్సులు 8 12 సార్లు తిరుగుతాయి

విజయవాడ - పామర్రు 9 మైళ్ళు 3 బస్సులు రోజూ 24 సార్లు తిరుగుతాయి

గుడివాడ - అవనిగడ్డ పామర్రు కూచిపూడి కొడాలి చల్లపల్లిమీదుగా 80 మైళ్ళు 8 బస్సులు రోజూ 12 సార్లు తిరుగుతాయి

విజయవాడ అవనిగడ్డ కంకిపాడు ఉయ్యూరు మంటాడ పామర్రు కూచిపూడి కొడాలి చల్లపల్లి మీదుగా 51 మైళ్ళు 8 బస్సులు 6 సార్లు తిరుగుతాయి

గుడివాడ పేడూరు పామర్రు మంటాడ మీదుగా 22 మైళ్ళు 2 బస్సులు 12 సార్లు తిరుగుతాయి

మచిలీపట్నం—నాగాయలంక లంకపల్లి చల్లపల్లి మోపిదేవి మీదుగా 80 మైళ్ళు 8 బస్సులు 32సార్లు తిరుగుతాయి

మచిలీపట్నం నడకుదురు లంకపల్లి చల్లపల్లిమీదుగా20 మైళ్ళు 2 బస్సులు రోజూ 10 సార్లు తిరుగుతాయి

మచిలీపట్నం - శ్రీకాకుళం-పూచిపూడి కొడాలి చల్లపల్లి మీదుగా 33 మైళ్ళు 3 బస్సులు రోజూ 12 సార్లు తిరుగుతాయి

విజయవాడ - నూర్యాపేట కంచికచర్ల జగయ్యపేట కోదాడు మునగాల మీదుగా 92 మైళ్ళు 12 బస్సులు 16 సార్లు తిరుగుతాయి

విజయవాడ- పడిగూడెం కంచికచర్ల మీదుగా 70 మైళ్లు 4 బస్సులు రోజూ 8 సార్లు తిరుగుతాయి

విజయవాడ - జగ్గయ్యపేట 40 మైళ్ళు 8 బస్సులు రోజూ 16 సార్లు తిరుగుతాయి.

విజయవాడ పెదాపురం 32 మైళ్లు 1 బస్సు రోజూ పాలుగుసార్లు తిరుగుతుంది

జగ్గయ్యపేట - శోవకల్ లింగాల మీదుగా 17 మైళ్ళు 1 బస్సు రోజూ 8 సార్లు తిరుగుతుంది

జగ్గయ్యపేట పెనుగంచిప్రోలు 11 మైళ్ళు 1 బస్సు రోజూ 6 సార్లు తిరుగుతుంది

విజయవాడ - తిరువూరు మైలవరం మీదుగా 51 మైళ్ళు 6 బస్సులు 12 సార్లు తిరుగుతాయి

విజయవాడ - తిరువూరు మైలవరం మీదుగా 51 మైళ్ళు 6 బస్సులు 12 సార్లు తిరుగుతాయి

విజయవాడ-గణపవరం 31 మైళ్ళు 2 బస్సులు రోజూ 8 సార్లు తిరుగుతాయి

విజయవాడ మైలవరం 24 మైళ్ళు 2 బస్సులు 8 సార్లు తిరుగుతాయి

తిరువూరు మధిర రాజవరం మీదుగా 25 మైళ్ళు 2 బస్సులు రోజూ 8 సార్లు తిరుగుతాయి

విజయవాడ - కృష్ణాపురం ఆగిరిపల్లి నూజివీడు పర్వాపురం మీదుగా 46 మైళ్ళు 4 బస్సులు రోజూ 12 సార్లు తిరుగుతాయి

విజయవాడ- రమణక్కపేట ఆగిరిపల్లి నూజివీడు మీదుగా 89 మైళ్ళు 1 బస్సు 2 సార్లు తిరుగుతుంది

నూజివీడు-రమణక్కపేట10 మైళ్లు 1 బస్సు 2 సార్లు తిరుగుతుంది

నూజివీడు - తిరువూరు పుల్లేల మీదుగా 20 మైళ్ళు 1 బస్సు పాలుగుసార్లు తిరుగుతుంది

నూజివీడు - తిరువూరు కొండూరు మీదుగా 20 మైళ్ళు 1 బస్సు రోజూ పాలుగుసార్లు తిరుగుతుంది

పెడన ఖలేఖాన్‌పేట 7½ మైళ్ళు పాలుగు బస్సులు 80 సార్లు తిరుగుతాయి

బందరుకోట గూడూరు 9 మైళ్ళు 8 బస్సులు 56 సార్లు తిరుగుతాయి

గూడూరు మంగినపూడి 11 మైళ్ళు 2 బస్సులు 16 సార్లు తిరుగుతాయి

మంగినపూడి రాబర్ట్‌పేట 7 మైళ్ళు 2 బస్సులు 16 సార్లు తిరుగుతాయి

విజయవాడ—గుంటూరు 21 మైళ్ళు 7 బస్సులు 56 సార్లు తిరుగుతాయి

జిల్లాబోర్డు నిధుల వినియోగం

బ్రహ్మానందరెడ్డి సూచన

హైదరాబాదు, నవంబరు 18 జిల్లా బోర్డు నిధులను కళాశాలల స్థాపనకు, నిర్వహణకు వినియోగించటం మంచిది కాదని స్థానిక పాలనమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు మురికిలో వుంటూవున్న గ్రామాలది జిల్లాబోర్డు డబ్బు కనుక దానిని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలకు వినియోగించటం సబబు అని శ్రీ రెడ్డి అన్నారు

నిన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి కరీంనగరంలో కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం జరిపారు.

"రాజకీయాలంత అసహ్యమైంది ఇంకొకటి లేదు విద్యార్థులు అలంపటంలో పడకుండా వుండటం మంచిది ఆంధ్రప్రదేశ్ ఏర్పడేవరకు తెలంగాణాలో కళాశాలలన్నీ హైదరాబాదులోనే వున్నాయనే సంగతి వారు తెలియదు కళాశాలల ఏర్పాటుకుగాను జిల్లాకు రు50 వేలు ప్రభుత్వంఇచ్చింది కళాశాల నిర్వహణకు లక్షలువుండాలి అయితే ఆంధ్రలో ఎక్కడ రు 75 వేలకు మించి ఇవ్వలేదు మీరు లక్షరూపాయలు కావాలంటున్నారు కొంతవరకు సహాయం చేయటానికి ఆలోచిస్తాం వేములవాడ దేవస్థానం మీకు కొంత ఇస్తున్నదని తెలిసి సంతోషంగా వుంది దేవాలయాలు ప్రజా సంపత్తు కళాశాలల స్థాపనకు ముందుకు రావాలి మీ కళాశాల నిర్వహణకు డబ్బు ఇవ్వటానికి నేను వ్యతిరేకినిగాను అయితే జిల్లా బోర్డు నిధిని గ్రామాలలో వినియోగించాలని నా ఉద్దేశ్యం. ఇక చదువుల్లో, ఉద్యోగాల్లో పరీక్షల్లో ముందుకు పరుగెత్తలేకపోయినా పరుగెత్తేవాడి వెనువెంటనైనా వుండాలి" అని బ్రహ్మానందరెడ్డి చెప్పారు

పరిపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ జె తుక్కారావు అధ్యక్షత వహించారు విద్యార్థి సంఘం, కళాశాల పరిపాలకుల తరపున మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించారు

సాయంత్రం మంత్రి త్యాగరాజ సంగీత పాఠశాల సహాయార్థం ఇండియన్ నేషనల్ థియేటర్, హైదరాబాదు వారు ప్రదర్శించిన 'అధికారి' అనే నాటక ప్రదర్శనమునకు అధ్యక్షతవహించారు పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

తెనాలి కళాశాల విద్యార్థుల సంఘం

తెనాలి, నవంబరు-18 కళాశాల విద్యార్థుల సంఘానికి సభ్యత్వ సెట్ జడ్జి శ్రీ కె చంద్రపాల్ ప్రారంభోత్సవ చేశారు ప్రధానాధ్యాపకుడు శ్రీ రగ్లండ్ అధ్యక్షత వహించారు. రాజకీయాల ప్రమేయం లేకుండా విద్యార్థులకు సబ్‌జడ్జి విజ్ఞప్తిచేశారు

ఇటీవల జరిగిన భద్రాచలం తాలూకా గ్రామోద్యోగుల సంఘం సర్వ ధర్మ సమావేశంలో రాష్ట్రసంఘ అధ్యక్షుడు యస్ వి పట్నాయక్, కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం, తాలూకా కార్యవర్గ సభ్యులు శ్రీ ఇందుర్తి ప్రహోదవరదరావు, శ్రీ పలివెల భూధరరావు ప్రభృతులు —

తగాదా విచారణలో ఉండగా ఉద్యోగిని బదిలీచెయ్యరాదు

కార్మిక న్యాయస్థానం నిర్ణయం

బందరు నవంబరు 17 పాలకవర్గానికీ కార్మిక సంఘానికీ సంబంధించిన ఒక తగాదా కార్మిక వివాదాల పరిష్కార న్యాయస్థానం విచారణలో వుండగా కార్మికసంఘం కార్యవర సభ్యులలో ఒకరిని ఇతర ప్రాంతానికి బదిలీ చెయ్యరాదని ఆంధ్రప్రదేశ్ కార్మిక వివాదాల పరిష్కారాల న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ ఎ డి వి రెడ్డి తాత్కాలిక ఉత్తరువులనిచ్చారు

ఆంధ్రా పైంటింగ్ కంపెనీ పాలకవర్గానికీ, ఆ సంస్థలో పనిచేసే కార్మికుల సంఘానికీ వచ్చిన తగాదా విచారించేందుకు శ్రీ ఎ డి వి రెడ్డి ఇక్కడికి వచ్చారు శ్రీ అయ్యగారి శేషగిరిరావును ఉద్యోగం నుంచి పాలకవర్గం తొలగించినందున తగాదా వచ్చింది ఆ సంధర్భంలో శ్రీ శేషగిరిరావు తరపున కార్మిక న్యాయస్థాన లో కార్మిక సంఘ దరఖాస్తు పెట్టింది ఆ దరఖాస్తుకు సమాధానంగా పాలకవర్గం దరఖాస్తును దాఖలుచేసేలోగానే కార్మిక న్యాయస్థానంతో నిమిత్తం లేకుండానే తగాదా పరిష్కారమైనటు కార్మిక వివాదాల పరిష్కార న్యాయస్థానానికి తెలియజేశారు అది నిజమా కాదా-అని కార్మికసంఘానికీ, పాలకవర్గానికీ మరొక తగాదా వచ్చింది ఆ దరఖాస్తు ఇప్పుడు విచారణకు రాగా తమ వాదనను వదులుకొంటున్నామని పాలకవర్గం తెలియజేసి దాని మీదట ఖర్చులతోసహా కార్మికసంఘానికి అనుకూలంగా తీర్పు వచ్చింది

ఇది ఇట్లా ఉండగా కార్మికసంఘం కార్యదర్శిగా శ్రీ డి రాజారావు ఈ నెల 18 వ ఎన్నికకాగా, 14 వ తేదీన ఆయనను బొంబాయికి పాలకవర్గం బదిలీ చేసింది కార్మికులకు సంబంధించిన తగాదా ఒకటి కార్మిక న్యాయస్థానంలో విచారణలో వుండగా కార్మికసంఘం కార్యవర సభ్యులలో ఒకరిని బదిలీ చెయ్యడం అన్యాయమని కార్మికసంఘం దరఖాస్తు చేసింది మొదటి తగాదా పరిష్కారమయ్యేదాకా బదిలీ ఉత్తరువును అమలు జరపడానికి వీలులేదని ఆంధ్రప్రదేశ్ కార్మిక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ ఎ డి వి రెడ్డి తాత్కాలిక ఉత్తరువుల నిచ్చారు

కార్మికసంఘం తరపున శ్రీయుతులు ఎన్ భక్తవత్సలం / జి బి వి సుబ్బయ్యశాస్త్రి చీరాల ఏడుకొండలుగారలూ పాలకవర్గం తరపున శ్రీ ఆర్ దండపాణి వాదించారు

ఇచ్ఛాపురం అగ్నిప్రమాద బాధితులు

సహాయ సంఘం ఏర్పాటు

ఇచ్ఛాపురం నవంబరు 16 పెల్లుపడాపేటలో ఇటీవల తటస్థించిన అగ్నిప్రమాదం వల్ల, నిర్వాసులైన సుమారు 2000 మంది ప్రజల సహాయార్థం ఒక సంఘం ఏర్పడినట్లు జిల్లా కిసాన్ మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ డి ఎస్ రెడ్డి ప్రకటించారు

సహాయ సంఘంలో దిగువన పేర్కొన్నవారు శ్రీయుతులు మబురుద్దీన్ సాహెబ్, జి గోపాలస్వామి యు రంగబాబు ఎ భీమయ్యరెడ్డి ఎ తిరుపతి ఆర్ జగ్గయ్య, జి లక్ష్మీనారాయణరెడ్డి, ఎ మాగవయ్య, బి బోదయ్య ఎ కర్రెయ్య డి పందెయ్యదొర ముత్తలయ్య, ఎ వెంకట్రావు డి ఎస్ రెడ్డి

ప్రమాదం సంభవించిన నాటినుండీ సహాయసంఘం బాధితులకు భోజన వసతులు ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వం వీరికి తిరిగి ఇండ్లు కట్టుకు నేందుకు తక్కువ ధరలకు రేకులు పరభరా చెయ్యాలనీ, ప్రతికుటుంబానికీ రు 500 చొప్పున అప్పులు ఇవ్వాలనీ, కొత్త పంట వచ్చేవరకూ ఈ సంవత్సరం ఉచితంగా భోజన సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలనీ శ్రీ డి ఎస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

సహాయ పడవలసిందిగా విజ్ఞప్తి

తెనాలి, నవంబరు 16 పెల్లూరు మూల్లూరుపేట, గూడూరు, కాళహస్తి తాలూకాలలో వరద బాధితులకు విరివిగా సహాయపడవలసిందిగా దుకాణాల సమస్తాలకు ఆంధ్రప్రదేశ్ వర్తక సమాజాల సమాఖ్య సహాయ కార్యదర్శి శ్రీ మద్దుల వెంకట సత్యనారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు

గుడ్లవల్లేరులో పశువుల కొట్టం

జిల్లాకలెక్టరు ప్రారంభోత్సవం

బందరు నవంబరు 18 గ్రామాభివృద్ధి సంఘం ఆధ్వర్యాన రు 18000 వ్యయంతో ఇటీవల గుడవల్లేరులో నిర్మించిన పశువులకొట్టానికి 15 వ తేదీన జిల్లాకలెక్టరు శ్రీ ఏ చంద్రశేఖర్ ప్రారంభోత్సవం జరిపారు

పశువులకొట్టం నిర్మాణానికి అయిన ఖర్చులో మూడింట రెండువంతులు ప్రజలూ, మూడవవంతు రాష్ట్ర ప్రభుత్వం భరించారు

సభకు జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ ఎం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు జిల్లాకలెక్టరు తమ ప్రసంగంలో పాడుపు ఉద్యమానికి తోడ్పడి ప్రభుత్వానికి సహాయపడవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు సభాధ్యక్షుడు రామ్ పశుసంపదను గూర్చి మాట్లాడుతూ, గుడ్లవల్లేరులో పశుగణాభివృద్ధి కోసం సంతృప్తికరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని చెప్పారు

గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ వి రంగయ్య సభికులకు స్వాగతం చెప్పి, అభివృద్ధి సంఘ సభ్యులను కలెక్టరుకు పరిచయంచేశారు శ్రీ వి రంగారావు సంఘం తరపున కలెక్టరుకు స్వాగతపత్రం సమర్పించారు

సభకు శ్రీయుతులు కె వెంకట్రామయ్య ఆర్ వెంకటరత్నం, కె వెంకటేశ్వరరావు, ఎస్ ఎస్ కృష్ణాజి కె జి పరమేశం మొదలైనవారు వచ్చారు శ్రీ వి వీరయ్య వందన సమర్పణం చేశారు (స్వ వి)

జిల్లాబోర్డుల రద్దు

ప్రభుత్వ నిర్ణయానికి హర్షం

పామర్రుకోట నవంబరు 16 జిల్లాబోర్డులను రద్దుచేసి ప్రస్తుతం ఆ సంస్థలు చేస్తున్న పనిని ఇక ముందు అభివృద్ధి సంఘాలకు ఒప్పజెప్పాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు పామర్రుకోట ప్రాంత అభివృద్ధి సంఘం ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ సంతోషం ప్రకటించారు ప్రణాళికలూ అభివృద్ధి సంఘ సమావేశం మొన్న జరిగింది

విద్యుచ్ఛక్తి శాఖ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ ఎమ్ సత్యనారాయణ అభివృద్ధి శాఖ ఉద్యోగుల శిక్షణా కేంద్రం ప్రధానాధ్యాపకుడు శ్రీ పి వి రత్నం కూడా సమావేశానికి వచ్చారు ప్రణాళికల సంఘం కోరిక ప్రకారం అభివృద్ధి పనులకు ప్రజల సహకారం బాగా కలుపుకు రావడానికి వీలుగా, ఇంకా ఎక్కువ మందికి ప్రాతినిధ్యం లభించేటట్టు ఇప్పుడు అమలులో ఉన్న ప్రాంతీయ అభివృద్ధి సంఘాలనుసంస్కరించ వలసినదిగా ప్రభుత్వానికి ఇస్మాయిల్ విజ్ఞప్తి చేశారు

కిందటి నెల జరిగిన అభివృద్ధిపనులను అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ జి కృష్ణమూర్తి వివరించారు హరిజనుల అభ్యున్నతి కార్యకలాపాలలో సహకరించవలసినదిగా ప్రణాళికల సంఘ సభ్యులకు కాకినాడ హరిజన సంక్షేమ మండలి అధ్యక్షుడు శ్రీ కె గోపాలాచారి విజ్ఞప్తిచేశారు

పశ్చిమ పి చేమవరం గ్రామాలలో మూడు రోడ్లు నిర్మాణానికి రు 2 వేలు మంజూరు చేశారు

గొండి చెరువులో సారా నేరాలు

రాయదురం, నవంబరు 18 అటవీ శాఖాధికారి శ్రీ వెంకట్రామయ్య ఇటీవల పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్ లక్ష్మీనారాయణ, ఆయన బృందం సహాయంతో గొండి చెరువు గ్రామం మీద దాడి జరిపి, సారా కాస్తున్న ఇద్దరు నేరస్థులను నిర్బంధించారు

నేరస్థుల దగ్గర రెండు కిరసనాయిల్ డబ్బాల నిండా ఉన్న సారా పట్టుపడింది.

కర్రెజానియ్య మృతి

ఆకివీడు నవంబరు 16 ఎంచాయితీ పభ్యుడు శ్రీ కర్రెజానియ్య 12 వ తేదీన మరణించారు

విజయవాడ మండల కాంగ్రెసు ఎన్నికలు

నిలిపివెయ్యాలని విజ్ఞప్తి

విజయవాడ నవంబరు 17 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అనుమతిలేకుండా ఎన్నికల నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా విజయవాడ మండల కాంగ్రెసు ఎన్నికలను జరిపివేయనని అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శికి పట్నాయక్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం తదితరులు తంతి విజ్ఞప్తులను పంపించారు

కాంగ్రెసు మండలాలలో వివిధ ప్రాథమిక సంఘాలూ (నియోజకవర్గాల) ప్రతిపాదనలు ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలనలో ఉన్నవి ప్రాథమిక సంఘాలూ-నియోజకవర్గాలూ ఏర్పాటుకాలేదు అందువల్ల మండలం ప్రాతిపదికపై విజయవాడ కాంగ్రెసు మండలం ఎన్నికలకు అభ్యర్థిపత్రాలను దాఖలుచేశారు అయితే ఎన్నికలు ఎట్లా జరపాలో ప్రదేశ్ కాంగ్రెసు ఇంతవరకూ తెలియచెయ్యలేదు అయినా, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పురపాలక సంఘ వార్డుల ప్రాతిపదికపై ఎన్నికలను జరిపిస్తానని ఎన్నికోద్యోగి ప్రకటించాడు కనుక ఈ ఎన్నికలను నిలిపివేయవలసినదిగా విజ్ఞప్తులో అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిని శ్రీ వెంకటరత్నం తదితరులు కోరారు ప్రదేశ్ కాంగ్రెసు అధికారులకుకూడా విజ్ఞప్తి పత్రులను పంపించారు

అంతకుముందు విజయవాడ మండల కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ విన్నకోట రామలింగంపై దౌర్జన్యం చెయ్యాలని కొందరు కాంగ్రెసువాదులు ప్రయత్నించగా శ్రీ కాకాని వెంకటరత్నం ప్రభృతులు కలిపించుకొని ఎర్రిపేశారు అభ్యర్థిపత్రాలను పరిశీలించడంలో అవకతవకలు జరిగినవని కొందరు కాంగ్రెసువాదులు ఇట్లా దౌర్జన్యానికి పంకల్పించారట

చర్లకాంగ్రెసు మండలం

పోటీలేకుండా ఎన్నికలు

భద్రాచలం, నవంబరు 16 చర్ల కాంగ్రెసు మండలానికి అయిదుగురు మాత్రమే ఎన్నికోద్యోగి శ్రీ ముక్కామల శ్రీరామశాస్త్రివద్ద అభ్యర్థి పత్రాలను దాఖలు చేశారు అంటే వారు అయిదుగురూ ఆ మండలంలోని అయిదు స్థానాలకూ పోటీలేకుండా ఎన్నికైనారు

భద్రాచలం దుమ్మగూడెం, కూనవరం కాంగ్రెసు మండలాలలో పోటీ ఉన్నది. చర్ల మండలానికి ఎన్నికైనవారు శ్రీయుతులు బి బి వెంకటపతిరాజు వి కరాహనరసింహరావు, మన్యం సత్యనారాయణమూర్తి ఇ రామారావు లంక రామారావుగారలు

భీమవరం తాలూకా కాంగ్రెసు ఎన్నికలు

భీమవరం, నవంబరు 16 భీమవరం తాలూకాలోని 14 కాంగ్రెసు మండలాలకూ అభ్యర్థి పత్రాలను కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ పాగిరాజు వెంకటరాజు నిన్న దాఖలు చేసుకున్నారు ఉండి నియోజకవరంలోని ఏడుమండలాలకూ చెందిన 97 స్థానాలకూ 98 అభ్యర్థి పత్రాలు వచ్చినవి అంటే ఒక్క స్థానానికి పోటీ ఉన్నది

భీమవరం పట్టణంలోని రెండు కాంగ్రెసు మండలాలలోనూ మొత్తం 42 స్థానాలకూ 54 అభ్యర్థి పత్రాలు వచ్చినవి 26 స్థానాలకు పోటీలేదు మిగతా భీమవరం నియోజకవరంలోని ఆరుగు మండలాలకూ చెందిన 91 స్థానాలకూ వంద అభ్యర్థిపత్రాలు వచ్చినవి ఆరుస్థానాలకు పోటీలేదు

ఆంధ్ర యువతీ మండలివార్షికోత్సవం

శ్రీమతి రామకృష్ణరావుకు వీడ్కోలు

హైదరాబాదు నవంబరు 18 ఆంధ్ర యువతీమండలి 22వ వార్షికోత్సవం జరుపుకు ది శ్రీమతి నీలం సాగరత్నమ్మ అగ్యతుతి వహించారు ఈ సందర్భంలో నే శ్రీమతి బూరుల అనంతలక్ష్మీదేవికి వీడ్కోలు కూడా ఇవ్వటం జరిగింది

శ్రీ జనానికి మండలి చేస్తున్న సేవను శ్రీమతి సాగరత్నమ్మ అభినందించారు శ్రీమతి అనంత లక్ష్మీదేవి మండలికి చేసిన సేవను ప్రశంసించి కృతజ్ఞత తెలిపారు

"నేను మదరాసులోను, కర్నూలులోనూ బయటకు రాకుండా తిప్పించుకున్నాను కాని ఇక్కడ కమంగా వుంది అయితే అనంత లక్ష్మీదేవిని గౌరవించే పద్ధతిలో పాల్గొనటం సంతోషంగా వుందని" శ్రీమతి సాగరత్నమ్మ చెప్పారు

శ్రీమతి అనంత లక్ష్మి సన్మానసభకు కృతజ్ఞత తెలిపి మండలి అధ్యక్షురాలు కార్యదర్శులు రాణీ పరభాదేవి, శ్రీమతి శ్యామలాదేవి శ్రీమతి శ్యామలాదేవి చేస్తున్న కృషిని అభినందించారు

శ్రీమతి యల్లా ప్రగడ సీతాకుమారి అంతకు పూర్వం మండలి తరపున అనంత లక్ష్మీదేవికి అభినందన పత్రం సమర్పించి విద్యార్థినులు తయారుచేసిన ఒక చాపను బహూకరించారు

శ్రీమతి శ్యామలాదేవి నివేదిక అందజేశారు

చేతివనులలో శిక్షణపొంది ఉత్తీర్ణులైనవారికి శ్రీమతి సాగరత్నమ్మ బహుమతులను పంచారు విశేష కార్యక్రమంతో సభ ముగిసింది

రాజేశ్వరపురంలో గ్రామనాయక శిబిరం

ఖమ్మంమెట్టు, నవంబరు 16 పాలేరు జాతీయ విస్తరణ కేంద్రం ఆధ్వర్యాన రాజేశ్వరపురంలో ఇటీవలనిర్వహించిన గ్రామనాయక శిక్షణ శిబిరానికి శ్రీ పఠాన్ ఖాన్ ప్రారంభోత్సవంజరిగారు

శిబిరంలో చెన్నారం ముండ్రాజుపల్లి సుద్దేపల్లి, రామచంద్రపురం మొదలైన గ్రామాలకు చెందిన 52 మంది యువకులకు వ్యవసాయంలో ప్రత్యేక శిక్షణ లభించింది జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ గులామ్‌అహమ్మద్ జపాన్ పరిపాలను గూర్చి ఆధునిక వ్యవసాయ పనిముట్లను గూర్చి వివరించారు అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ కె వి కృష్ణమూర్తి తెలుగు నివారణ, ఎరువుల తయారీ మొదలైన విషయాలను తెల్పారు శ్రీ రాజేశ్వరరావు సహకార సంఘాల నిర్వహణను గూర్చి మాట్లాడారు

శిక్షణ కాలంలో శిబిరవాసులు శ్రమదానంచేసి గ్రామంలోని మంచి నీటి బావులను శుభ్రపరిచారు పంచవర్ష ప్రణాళికద్వారా సాధించిన అభివృద్ధిని వివరించే చలనచిత్రాలు ప్రదర్శించారు జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ కె రంగారావు, భారత సేవక సమాజ సమావేశకర్త శ్రీ ఎ వి రమణయ్యకూడా శిక్షణులకు పలువిషయాలు బోధించారు (స్వ వి)

మర్ఫీ రేడియో

ఇంటికి ఆనంద మిచ్చును!

మర్ఫీ రేడియో అన్ని రేడియో విడిభాగాలు కొనాలి 12 MR/32

నోటీసు

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను, పేలు వేసిన టెండర్లు శ్రీ జాగారువసాగర్ పడికొలువు సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరుగారివే 10-12-57 తేదీ సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును

(2) టెండరు ఫారములు ఖరీదు పేల్చుటాప్సులో పనో రు 8 16 (ఎనిమిది రూపాయల పదునారు నయా పైసలు)

(3) టెండరుఫారములకు గాను, దరఖాస్తులు 30 11 57 తేదీలోగా సంపత్తులయుతం

(4) టెండరు ఫారములు 1-12-57 నుండి అమ్మబడును

(5) కంట్రాక్టు ఫారము :—L S

నెం	పనిపేరు	టెండరు డిపాజిట్టు	సెక్యూరిటీ డిపాజిట్టు	కంట్రాక్టు పరిమితి
		రు	రూ.	
1	జాగారువసాగరు పడికొలువమీద మైలు 14/3+855 అడి వద్ద 'ఎ' క్లాసు రోడ్డు బంతెనకట్టుట-	4800	4800	9 మాసములు
2	జాగార్జువసాగరు పడికొలువకు మైలు 9/5+120 అడి వద్ద 'అండరు టన్నెలు' కట్టుట	5200	5200	9 మాసములు
3	జాగారువసాగర్ పడికొలువ 8593 అడి నుండి 4091 అడి వరకు త్రవ్వుట—	22 500	22,500	1 సంవత్సరం
4	జాగార్జువసాగరు పడికొలువ అడి 4091 నుండి అడి 4589 వరకు త్రవ్వుట—	22 500	22,500	1 సంవత్సరం

(Sd) ఎం ఎ రహమాన్,

సూపరింటెండింగు, ఇంజనీరు

టెండరు నోటీసు

పామర్రుకోట మున్సిపాలిటీకి యీ దిగువ నుదహరించిన రోడ్డు పనులు చేయుటకు పేలు వేసిన టెండర్లు పదరు మున్సిపాలిటీ రిజిస్టర్డు కంట్రాక్టర్లు నుండి ది 30 11-57 తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు తీసికొని పదరు టెండర్లు 4-30 లకు తెరువబడును పై పడుడిపాటలు ఎస్టిమేటు రేటులకు 5% మునిసిపల్ ఖజానాలో చెల్లించవలెను వివరములు మున్సిపలు ఆఫీసు పనిచేయు కాలములో మున్సిపలు P W D సూపర్‌వైజరుగారి నుండి తెల్సుకొనవచ్చును టెండరు ఫారము 1 కి 0 25 చెల్లించి ఆఫీసునుండి పొందవచ్చును

గంటల పంచాంగం

హేవిళంబ సం॥ కార్తీక బ॥ అమావాస్య
1957 సం॥ నవంబరు 21 గురువారం
సూ॥ అమావాస్య 31 49 విా 17 32
సూర్యం 21 21 ల 22 58 సు

మార్గశిర మాసం

శు॥ ప్రథమ నవంబరు 22 శుక్రవారం
శు॥ ప్రథమ 20-9 అనూ 16-30
సూర్యం 21-57 ల॥రా 23 31 సు

ఆంధ్రపత్రిక

ఒక రోజుకి యెనరించిన
నవరత్న ఉత్పత్తులను తన సమంజస గల వా
కారులకు నవ పేజీలనిని
కూడుకుని నవరత్నకళకుమం కెళ్లి
(మహాశరదము)

హేవిళంబ సం॥ కార్తీక బ॥ అమావాస్య
గురువారం

మహాసంఘ సూచనలు

శ్రీ అశోక్ మెహతా అధ్యక్షుడుగా కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆహారధాన్యాల విచారణ సంఘంవారు అన్ని రాష్ట్రాలు తిరిగి అన్ని వర్గాల వారిని విచారించి ఒక సమగ్రమైన నివేదికను తయారు చేశారు. దేశం అంతటా ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతూ వున్న సమయంలో, ఈ పెరుగుదలకు కారణాలేమో విచారించి ధరలను ఒక ప్రమాణంలో స్థిర పరచడానికి గల అవకాశాలను అందుకు తీసుకొనవలసిన చర్యలను సూచించుటకు ఈ సంఘం ఏర్పాటైంది. చలామణిలోవున్న ద్రవ్యం అధికం కావడంవల్ల, అభివృద్ధి కార్యక్రమాలవల్ల ప్రజల ఆదాయం పెరిగినందున, ఆహారధాన్యాలకు కొంత గిరాకీ ఏర్పడిందని, ధరల పెరుగుదలకు అదే కారణమని శ్రీ అశోక మెహతా సంఘంవారు అభిప్రాయపడినారు. వీరి నివేదిక వెలువడేసమయానికి దేశం అంతటాకూడా ధరలు తేగ్గుతూ వున్నవి. రెండుమూడుమాసాల్లో డెల్టా ప్రాంతాల్లో వంటరామన్నది గనుక ధరలు ఇంకా తగ్గే అవకాశం వున్నది.

దేశావసరాలకు సరిపోయేటంతగా ధాన్యం ఉత్పత్తి కావడానికి, ధరలు తరచు పెరుగుతూ, తరుగుతూ వుండడానికి గల కారణాలను ఈ సంఘం వారు అత్యంత శ్రద్ధతో విచారించారు. భూసంస్కరణల విషయమై అనేక రాష్ట్రాల్లో ఒక అనిశ్చిత పరిస్థితి ఏర్పడివున్నందువల్ల వ్యవసాయదారులలో వుండవలసినంత ఉత్సాహం లేదు. రాష్ట్రాలు ఈసంస్కరణల విషయంలో వెంటనే శాసనాలను అశాసనాలను అమలు పరచాలని సూచించారు. ఈ నివేదిక లన్నింటికంటే వీరు చేసిన ముఖ్యమైన ప్రతిపాదనలు చేశారు. ఎలాంటి నియమ నిబంధనలూ లేనట్టి స్వేచ్ఛా వ్యాపారాన్ని సాగనివ్వరాదని, ధరలు, విక్రయం, పంపకం మొదలైనవాటిపై పూర్తి కంట్రోలును అమలుజరుపరాదనీ అటు పూర్తి స్వేచ్ఛా వ్యాపారానికీ, ఇటు పూర్తి కంట్రోలుకు మధ్యస్తంగా ఒక పద్ధతిని అమలుజరపాలనీ వీరు చేసిన సూచనను కేంద్ర ప్రభుత్వం ఆమోదింపవచ్చును. ఈ ఏర్పాటు, తరుగు, మిగులు రాష్ట్రాలకూ సమ్మతంగానే వుండవచ్చును.

ధరల స్థిరీకరణకు ఒక ఉన్నత అధికారసంఘాన్ని, ఈ సంఘ విధానాలను అమలుజరపడానికి మరొక సంఘాన్ని నియమించాలని కూడా శ్రీ అశోకమెహతా సంఘంవారు సూచించారు. ధరలగతిని, ఆహార ధాన్యాల అందుబాటు స్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, ధరల మార్పు అటు వంటదారులకూ ఇటు వినియోగదారులకు నష్టదాయకంగా వుండకుండా సకాలంలో చర్యలు తీసుకుంటూ వుండేందుకు ఒక స్థిరమైన సంఘం వుండాలని అనేక పర్యాయములు సూచించి వున్నాము. అలాగే ధాన్యం అందుబాటును గురించి ఏయే ప్రాంతాల్లో ఎంతెంత ధాన్యం నిల్వవున్నదీ, క్రమపద్ధతిలో ఆహార ధాన్యం లభ్యం అయ్యేటందుకు తృప్తికరమైన ఏర్పాట్లు వున్నదీ లేనిదీ పరిశీలించుతూ విపత్కర పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు తీసుకొనడానికి ప్రత్యేక సంఘాన్ని నియమింపవలసి వుంటుందని కూడా సూచించాము. శ్రీ అశోక మెహతా సంఘంవారు హెచ్చరించినట్లు ఆహార సమస్యా పరిష్కారానికి తొందరపాటు చర్యకూడదు. దేశంలో తగినంత ఆహారధాన్యం వున్న సందర్భాల్లోకూడా ఇలాంటి తొందరపాటు చర్యలవల్లనే పరిస్థితులు ప్రమాదకరంగా పరిణమిస్తున్నవి.

శ్రీ అశోక మెహతా సంఘంవారు సూచించిన ప్రకారం కేంద్ర ప్రభుత్వం మూడు పథకాలను నియమించినా అసలు ధాన్యాల ఉత్పత్తి తగినంతగా పెరగక పోవడానికి కారణాలను విచారించి, వాటిని తొలగించడానికి సరియైన ప్రయత్నాలు జరిగేవరకూ ఈసమస్య పరిష్కారం కాదు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికంటే ఎక్కువ శ్రద్ధ తీసుకొనివ్యవహరింపవలసి వున్నది.

శాసనసభ సభ్యుని ఎన్నిక దరఖాస్తు

హైకోర్టు నిరాకరణ

హైదరాబాదు, నవంబరు 19 కరీంనగరంజిల్లా బుగ్గారం నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు తనఎన్నిక చెల్లదని, ఎన్నిక న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అమలు జరగకుండా ఆపుచేయాలని శ్రీ మోహనరెడ్డి (పోచ) దాఖలు చేసుకున్నదరఖాస్తును హైకోర్టుప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు న్యాయమూర్తి రంగనాథాచారిల్లతో కూడిన ధర్మాసనం నిరాకరించారు.

స్త్రీధనం కట్నంగా పరిగణించరాదు

బిల్లును సవరించాలని మహిళా సంఘం విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 18 స్త్రీధనాన్ని కట్నంగా పరిగణించకుండా బిల్లును సవరిస్తూ వెంటనే కట్నాల నిషేధపు బిల్లును చట్టంగా ఆమోదించాలని జిల్లా మహిళా సంఘం కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. స్త్రీలలో విద్యావ్యాప్తికి కృషి సూచనలు చేశారు.

పాలేరు 1200 లోపు ఆదాయం కచ్చే కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు అన్ని పాఠశాలలో ఉచిత విద్యా సౌకర్యం కలిగించాలని రు 2500 లోపు వచ్చేవారికి సగంబోధన సౌకర్యమివ్వాలనీ అన్ని కళాశాలలకు అనుబంధంగా విద్యార్థినులకు వసతిగృహాలు నిర్మించాలని సూచనలు చేశారు. ఉద్యోగాలలో స్త్రీలకు ప్రాముఖ్యం చూపాలని కోరారు. అన్ని పంచాయతీలు తమ గ్రామాలలో పిల్లల పాఠశాలలు, స్త్రీలకు మరుగుదొడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

రంజీ ట్రాఫీ క్రికెట్

ఆంధ్ర హైదరాబాదు జట్ల పోటీ

హైదరాబాదు నవంబరు 18 గుంటూరులో యీ నెల 22 నుంచి 24 వరకు జరిగే రంజీ ట్రాఫీ క్రికెట్ పోటీ మొదటిరౌండ్‌లో హైదరాబాదుజట్టు ఆంధ్రజట్టుతో ఆడుతుంది. హైదరాబాదు జట్టుకు నాయకుడు సులాం అహమ్మద్ ఇందులో ఐదుగురు, ఫరీదుద్దీన్ అరవై రన్నులు, అశోక్ ఆనంద్, హబీబ్ ఖాన్, జయసింహ, కృష్ణమూర్తి, వాసీర్ రఫీఉద్దీన్, పంచమరావు, శేషాద్రి, శ్రీరాం వెంకటరావు

పాక్ అధ్యక్షుని 'సిగ్గుమాలినతనం'

పోర్చుగల్ పర్యటనపై లోక్‌సభలో ప్రశ్న

న్యూఢిల్లీ, నవంబర్ 19 "పాకిస్తాన్ జనరల్ ఆయుబ్ ఖాన్ అధ్యక్షులు యిప్పుడు మళ్ళీ పోర్చుగల్‌కు వెళ్ళటం లజ్జ విడియం అనేవి లేకుండా జరిగినవేనా?" అని లోక్‌సభలో, మైసూర్ సభ్యుడు శ్రీ కోటీశంఅల్వా అన్నదానిపై శ్రీ నెహ్రూ మాట్లాడుతూ, పాకిస్తాన్ అధ్యక్షుడు, ప్రధాని పోర్చుగల్ వెళ్లటంలోని అభిప్రాయాలను యిదమిత్థమని నిర్ణయించటం తమ పనికాదన్నారు. పాకిస్తాన్ విధానంతో మనకు ఎలాంటి పొత్తూ లేదన్న అంశం, అందరికీ విదితమేనని గూడా ప్రధాని తెలిపారు.

'భారత పత్యాగ్రహులు, గోవాలో వెళుతున్నప్పుడు బ్రిటిష్ హైకమిషనర్ తమ ప్రభుత్వం తిరుగుబాటు నిరసన తెలపటానికి గాను వివేకానంద కార్యాలయంలోకు వెళ్లినప్పుడు సంగతి వాస్తవమేనా?' అనిగూడా శ్రీ అల్వా అడిగారు.

శ్రీ నెహ్రూ దానికి సమాధానంగా, బ్రిటిష్ హైకమిషనర్ అనేక పండగ్నాలలో, శాలువాల్లో వివేకానంద కార్యాలయానికి వెళ్ళారనీ, గోవాపై ఆయన అక్కడికి వెళ్లినప్పుడే తమకు జ్ఞానంలేదనీ చెప్పారు.

బ్రిటిష్‌రాణి పోర్చుగల్ పర్యటన

భారతదేశంలోని పోర్చుగీస్ ప్రాంతాల పరిస్థితిని గురించి ప్రభుత్వం కొన్ని దేశాలకు యిటీవల మళ్లీ తెలియజేసిందని, శ్రీ కోకా సుబ్బారావు ప్రశ్నకు సమాధానంగా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లిఖితపూర్వకంగా లోక్‌సభలో తెలియజేశారు. ఆ ప్రాంతంలో అనేక విధాలుగా పాకిస్తాన్, తన సైనికబలాన్ని పెంపొందించిందని గూడా శ్రీమతి మీనన్ తెలిపారు.

నాగపూర్‌కు తరలించే కేంద్ర కార్యాలయాలు

న్యూఢిల్లీ, నవంబరు 19: నాగపూర్‌లో తరువాతి లభించినప్పుడు, అక్కడ ఏర్పాటుచేసే కేంద్రప్రభుత్వ కార్యాలయాల జాబితాను, ప్రభుత్వం తయారుచేసిందనీ యీ విషయమై తుదినిర్ణయం జరిగిన మీదట, ఆ జాబితాను సభకు నివేదిస్తామనీ, పనులు, గృహనిర్మాణం, శరణార్థులు ఉపమంత్రి శ్రీ వి కె ఉంజా లోక్‌సభలో చెప్పారు.

ట్యునీషియాకు ఆయుధ సరఫరా

డల్లెస్‌తో ప్రెంచి విదేశాంగమంత్రి చర్చలు

వాషింగ్టన్ నవంబరు 19 ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ పినో ఈ రోజున అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్‌ను కలుసుకొని బ్రిటన్ అమెరికాలు ట్యునీషియాకు ఆయుధాలు సరఫరా చేయడం గురించి ఇతర వ్యవహారాలు గురించి మాట్లాడారు.

బ్రిటన్ అమెరికాలు ట్యునీషియాకు సరఫరా చేసే ఆయుధాలు ఆల్జీరియా విప్లవకారుల చేతులో పడకుండా చూచే మార్గం అన్వేషించడానికి శ్రీ డల్లెస్‌తో చర్చలు జరపనున్నట్లు శ్రీ పినో నిన్న వాషింగ్టన్‌కు రాగానే చెప్పారు.

బ్రిటన్ హామీకోరలేదు

లండన్ నవంబరు 19: క్రిందటి వారం ట్యునీషియాకు ఆయుధాలు సరఫరా చేసేముందు తూర్పు దేశాలకు సంబంధించి ఆయుధాలు సరఫరా చేయకుండా ఉండడానికి ట్యునీషియా ఇచ్చినట్లు బ్రిటన్ కోరలేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేటి పత్రికా విలేకరులకు చెప్పారు. ఆ మేరకు ట్యునీషియా పూర్వభూమధ్య కారణాలకు భంగకరమైనదిగా ట్యునీషియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బూర్గిబా పరిగణించవచ్చునని బ్రిటన్ ఆలాంటిహామీ కోరలేదు.

ట్యునీషియా అధ్యక్షుడినుంచి ఆలాంటి హామీ పొందడానికి బ్రిటన్ అమెరికాల ప్రభుత్వాలు ఫ్రాన్సుతో కలసి ప్రయత్నించాలని ఫ్రెంచి ప్రభుత్వం కోరినట్లు ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి పారిస్‌లో విడుదలచేశారు.

ట్యునీషియాకు ఈజిప్టు ఇచ్చే ఆయుధాలలో సూయజ్ కాలువ ప్రాంతంలో బ్రిటన్ విడిచిపోయిన మరకుపాకులు, కత్తులు వున్నాయని ఫ్రెంచి పత్రికలు ప్రచురించిన వార్తలలో వున్నది.

డల్లెస్ విశ్వాసం

వాషింగ్టన్ నవంబరు 19 ఆఖరి నిమిషంవరకు ఫ్రెంచి ప్రభుత్వమే ట్యునీషియాకు ఆయుధాలు సరఫరా చేస్తుందని అమెరికా ప్రభుత్వం విశ్వసించినట్లు విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ చెప్పు పత్రికావిలేఖరులతో గోష్ఠిలో ప్రకటించారు.

భారత అణుశక్తి కార్యక్రమం

గుల్మార్గ్‌వద్ద విశ్వకిరణ పరిశోధన

న్యూఢిల్లీ నవంబర్ 19 ప్రస్తుతం బొంబాయి తదితర ప్రాంతాలపద కొనసాగుతున్న అణుశక్తి కార్యక్రమాన్ని విస్తరించే ఉద్దేశంతో గుల్మార్గ్ వద్ద విశ్వకిరణ పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పుతున్నామని, శ్రీ నెహ్రూ లోక్‌సభలో చెప్పారు. దీని నిర్మాణానికి 2 లక్షలు ఖర్చు అవుతుంది.

గుల్మార్గ్ కడె ఎక్కువ ఎతుపు ఉన్న కేలక్‌మార్ వద్ద, రెండు లక్షలతో, పరిశోధనాశ్రయ పరిశోధనశాల ఏర్పాటవుతుందనీ యీ రెండు కేంద్రాలను సంబంధించే శాటిలైట్ రేడియో 9 లక్షలు వ్యయం అవుతుందనీ ప్రధాని తెలియజేశారు.

కేరళాలపు క్రీడలలో పాల్గొనేందుకు వచ్చే విదేశీ యాత్రికులు, యీ సంతోషమను ఉపయోగించే విధంగా ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు.

పరిశోధన కేంద్రాలు, శాటిలైట్ రేడియో నిర్మాణాలపని చురుకుగా సాగుతున్నది.

కొందరు కెనాస్టా పేకియా ఇంజనీర్లు పిటిని నిర్వహిస్తారనీ, ఈ కేరళాలం పెట్టిన తెలుగువారు యిక్కడికి వస్తారని గూడా ప్రధాని సెలవిచ్చారు.

గిలిత్, చిత్రాల్‌వద్ద పాక్‌చే సైనిక స్థావరాల నిర్మాణం

న్యూఢిల్లీ, నవంబరు 19: ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిట్ చిత్రాల్ వద్ద పాకిస్తాన్, సైనిక స్థావరాలను నిర్మిస్తున్నట్లు భారత ప్రభుత్వానికి తెలిసిందని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లిఖితపూర్వకంగా లోక్‌సభలో తెలియజేశారు. ఆ ప్రాంతంలో అనేక విధాలుగా పాకిస్తాన్, తన సైనికబలాన్ని పెంపొందించిందని గూడా శ్రీమతి మీనన్ తెలిపారు.

కాశ్మీర్‌నుంచి పాకిస్తాన్‌ను పారద్రోలాలి

బుద్ధతామండలికి కరణ్‌సింగ్ విజ్ఞప్తి

జమ్మూ, నవంబరు 18: కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ రద్దయిపోవాలనీ ఇది రద్దయేటు, భద్రతామండలి చూడాలనీ యువరాజ్ కరణ్‌సింగ్ ఉదంపూర్‌లో పత్రికా సభలో మాట్లాడుతూ కోరారు. పాకిస్తాన్, కాశ్మీర్‌లో కొంతభాగాన్ని బలవంతంగా ఆక్రమించుకున్నదనీ కాశ్మీర్‌లో, పాకిస్తాన్‌కు, ఏవిధమైన హక్కులు లేవనీ గూడా ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్య చాలా స్పష్టమైనదనీ, అయితే, దాన్ని ఇప్పుడు భాగాజటిలం అయ్యేట్టు చేశారనీ కాశ్మీర్ భారతదేశంలో చేరిపోయిందని ప్రజలు ఈ విషయాన్ని ఎప్పుడో నిర్ణయించారని గూడా ఆయన చెప్పారు.

సాదిక్ ప్రకటన

జమ్మూ కాశ్మీర్ డెమొక్రాటిక్ జాతీయమహాసభ అధ్యక్షుడు శ్రీ సాదిక్ ఒక ప్రకటన చేస్తూ, ఆంగ్లో, అమెరికన్ తీర్మానాన్ని ఖండించారు. "భద్రతామండలి సైనికకూటాలను, జాతీయ దృక్పథాలు పెట్టుకొని, కాశ్మీర్, జాతీయమైన పైఖరిని అవలంబించి, ఆక్రమిత భారత భూభాగాలలోంచి పాకిస్తాన్ దురాక్రమణదారులను తీసివేయవలసిందిగా కోరాలి" అని ఆయన ఈ ప్రకటనలో కోరారు. పార్టీయ్యవాదిదేశాలు తమ ప్రాధాన్యతకోసం, పాకిస్తాన్ దురాక్రమణ విషయాన్ని, వదలిపెట్టి ఈ సమస్యను ఊరికే కూరికి తీస్తున్నాయని కాశ్మీర్ ప్రజలు కాశ్మీర్‌ను, భారతదేశాన్ని, పరిరక్షించుకోవడానికి ఎన్నో త్యాగాలైన చేయడానికి సిద్ధంగా వున్నారని ఆయన నిరసించారు.

శిస్తు మినహాయింపు: ముఖ్యమంత్రి హామీ

[1 వ పుట తరువాయి]

మినహాయింపు సౌకర్యం ఇవ్వడం అనేది ఉండదని బహిరంగ సభలో ఇటీవల తేలిసిన అనడంతో - పూర్వజనీత ప్రతిపాదనగా శిస్తు మినహాయింపు ప్రస్తావన లేదనడమే మా ఉద్దేశం."

"మూర్కూరుపేట, గూడూరు తాలూకాల్లో వరదలవల్ల నష్టపడిన పేదలందరికీ శిస్తు మినహాయింపు-తదితర సహాయం అంతా ఇప్పిస్తానని హామీ ఇస్తున్నాను."

రు 40 లక్షలు ఖర్చు

"ఈ వరదవల్ల మొత్తం దాదాపు రు 1 కోటి నష్టం సంభవించిందని అంచనా వేశాము. కార్యక్రమాలకు వివిధ శాఖల అధ్యక్షులు ప్రభుత్వం తక్షణం రు 40 లక్షల దాకా ఖర్చుచేయవలసి ఉన్నది.

"వరద రోజులలో ప్రజలు తమంతట తాము ముందుకు వచ్చి వరద నివారణ పనులకు చేసిన ఖర్చులనుఆ తరువాత వరద తగ్గిన తరువాతి ప్రభుత్వం వాపసు చేసినది."

"ఈ ప్రమాదం ముంచుకు వచ్చినరోజులలో అన్ని శాఖల మంత్రిత్వ కార్యాలయాలు పనిచేయడం ప్రజలకు సహాయపడ్డారు. వారందరినీ అభినందిస్తున్నాను. ప్రభుత్వోద్యోగులు తమ తమ గ్రామాలకు కార్యపూర్వకమే తాలాకా రైతులు చెరువుల గండ్లను పూడ్చడం ఉంగరం కట్టలు వేసుకోడం వంటి పనులను ప్రశంసిస్తున్నాను."

వరదబాధితులకు చేయవలసినసహాయ కార్యక్రమాలను జిల్లాఅధికారులతో ముఖ్యమంత్రి సంప్రదించారు.

ఆతరువాతి ముఖ్యమంత్రి శ్రీ కాళహస్తీశ్వరాలయానికి వెళ్ళివచ్చారు.

వాకా వరదలకు కారణం కిలేలో ఇళ్ళు కొట్టుకొనిపోయినవారికి రెవెన్యూ అధికారులు ఇస్తున్న సహాయం చాలదం లేదని ముఖ్యమంత్రికి జిల్లాచేనేత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాధుగోపన్న విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఆర్థికసహాయం కోత?

న్యూఢిల్లీ, నవంబరు 19: ఆర్థిక పరిశీలన సంఘం సిఫారసుల దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు రు 47 కోట్లు యిస్తున్న కారణంగా, రాష్ట్రాలకు కేటాయించే యితర మొత్తాలను బాగా తగిస్తారా? అని శ్రీ రమ బాధన్ చెట్టియార్ (కాంగ్రెసు) ప్రశ్నకు శాఖ మంత్రిని అడిగారు.

రాష్ట్రాలకు అదనపు మొత్తాలను పరిశీలించాలని ఆర్థిక పరిశీలన సంఘం సిఫారసు చేయటంలో, యీ విషయాలను గూడా పరిశీలించి ఉన్నందువల్ల రాష్ట్రాలకు మామూలుగా కేటాయించే యితర ఆర్థిక సహాయాన్ని తిరగతోడటం ఉండదని శ్రీ విమల్ ఘోష్ (సి యస్ పి) అన్నారు.

ప్రశ్నకు శాఖ ఉపమంత్రి శ్రీ జ్ఞానందన్ మిశ్రా సమాధానం చెప్పుతూ, రాష్ట్రాల అభివృద్ధి పథకాలను, డిసెంబర్, జనవరి మాసాలలో పరిశీలించటం జరుగుతుందని శ్రీ చెట్టియార్ తెలిపిన అంశం, అప్పుడు చర్చకువస్తుందనీ అన్నారు. ఆర్థిక పరిశీలక సంఘం, యీ విషయాలను అన్నిటినీ పరిశీలించిన మీద నివేదికనంటూ, యీ సంఘం చేసిన సిఫార్సులను అన్నిటినీ ప్రభుత్వం ఆమోదించిందని శ్రీ మిశ్రా తెలియజేశారు.

నిరాయుధీకరణసంఘంలో పాశ్చాత్య ఇష్టాయిష్టాలు

అణ్వస్త్ర పరీక్షలను ఆపాలనే భారత తీర్మానం ఓటమి

న్యూయార్కు, నవంబరు 19 సమితి నిరాయుధీకరణ సంఘంలో సభ్యత్వాన్ని 25 దాకా పెంచడానికయితే, సమితి సర్వసభ్యసమావేశం నిశ్చయించిందిగాని, రష్యా, ఆ నిశ్చయాన్ని తిరస్కరించింది. అల్బేనియా కోరినట్లు, మరో 7 దేశాలనుగూడా, ఈ సంఘంలో చేర్చడానికి ఆమోదిస్తే, తాను ఆ సంఘంలో చేరగలనని సమితికి రష్యా తెలియజేసింది.

ఇప్పుడు ఈ నిరాయుధీకరణ సంఘం సభ్యత్వాన్ని మొత్తం 25 దాకా పెంచాలన్న తీర్మానాన్ని కెనడా, భారతదేశం, జపాను, స్వీడన్, మరాగ్వేలు సమితిలో ప్రతిపాదించాయి. భద్రతామండలిలో సభ్యత్వంవున్న 11 రాజ్యాలతో మరో 14 రాజ్యాలను గూడా, నిరాయుధీకరణ సంఘంలో చేర్చవలసిన తీర్మానంలో తీర్మానించాలని ఈ తీర్మానంలో తీసుకోవడమైంది. ఈ 14 దేశాలకు, ఈ సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని, ఆ సభ్యత్వం ఒక్కసంవత్సరంకాలపాటు చెలామణిలోవుండాలని కెనడా ఇందులో సూచించారు. ఈ తీర్మానంలో, పోర్చుగలుదేశ దేశాలు: (1) అర్జెంటీనా; (2) ఆస్ట్రేలియా; (3) బెలిజియం; (4) బ్రెజిల్; (5) బర్మా; (6) చెకోస్లోవేకియా; (7) ఈజిప్టు; (8) భారతదేశం; (9) ఇటలీ; (10) మెక్సికో; (11) నార్వే; (12) పాలండు; (13) ట్యునీషియా (14) యుగోస్లావియా.

పోలండు తానీసంఘంలో చేరనని చెప్పివేసింది.

ఈ తీర్మానానికి అల్బేనియా ఒక సవరణను ప్రతిపాదించింది. ఆస్ట్రియా, బల్గేరియా, ఇండోనేషియా, రుమేనియా, హంగేరీ, ఫిన్‌లాండు, నిప్పాళంలను సూచా, ఈ సంఘం సభ్యులజాబితాలో చేర్చవలసిందిగా కోరింది. రష్యా ప్రతినిధి శ్రీ పన్నెట్సోవ్ మాట్లాడుతూ, సమితిలోకూడ ఈ 7 రాజ్యాలను సూచా, నిరాయుధీకరణ సంఘంలో చేర్చడానికి ఆమోదిస్తే, రష్యా ఆసంఘంలో పాల్గొంటుందని ప్రకటించాయి అయినా అది సమితి ప్రధాన కార్యదర్శి ఇల్లాలాగే వుంటుందన్నారు. అరు రాజ్యాల తీర్మానానికి తన సవరణను ప్రతిపాదిస్తూ అల్బేనియా ప్రతినిధి శ్రీ నెస్తిమాజ్ ఇట్లా అన్నారు. నిరాయుధీకరణ సంఘం తగిన ప్రాతినిధ్యంతో పనిచేయడానికి విలువైన సవరణను తెలుపుతున్నాను. మా యీ సవరణను ఆమోదిస్తే, అరు రాజ్యాల తీర్మానానికి, నేను అనుకూలంగా ఓటు చేస్తాను. ఆ తీర్మానం ఇప్పుడువున్నట్లే వుంటే, అందులో అట్లాంటివి విధానాలు తప్ప, మరేమీ లేదు."

అయితే అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్, అరు రాజ్యాల తీర్మానమే బాగుందనీ, దాన్నే ఓటుకు పెట్టాలని కోరారు. రష్యా చెప్పినమాటలను గూర్చి, పరిశీలించి ఆలోచించి ఖండించేందుకు వీలున్నా, ఈ సమావేశాన్ని కొంచెం సేపు వాయిదా వెయ్యడం మంచిదని భారతప్రతినిధి శ్రీ లాల్ సూచించారు. పాశ్చాత్య రాజ్యాలు అందుకుఆమోదించలేదు. సభ సూచనలు గా కొనసాగవలసిందేనని తీర్మానించాయి. అప్పుడు, సమితి సర్వసభ్య సమావేశం, పాశ్చాత్య రాజ్యాలు ఆమోదించిన, 6 రాజ్యాల విస్తరణ తీర్మానాన్ని 60 ఓట్లతో ఆమోదించింది. దీనికి 9 మంది వ్యతిరేకంగా ఓటు చేశారు. 11 మంది తటస్థంగా వూరుకున్నారు. ఈ ఓటింగుకు ముందు అల్బేనియా సవరణను, 88 19 ఓట్లతో త్రోసివేసింది. 19 మంది తటస్థంగా ఓటు చేశారు.

అణ్వస్త్ర పరీక్షలు భారతదేశం తీర్మానం

ఈ తీర్మానంమీద చర్చ ఓటింగు, మొదలైనవి జరక్కముందు, భారతదేశం తీర్మానాన్ని గూర్చి సమితిచర్చించింది. అణ్వస్త్రాలవున్న రాజ్యాలు, అణ్వస్త్ర పరీక్షలను నిల్చివేయడానికి తమ ఉద్దేశ్యాన్ని ప్రకటించాలని, యీ అణ్వస్త్ర సర్వవ్యవహారాన్ని గురించి ఎరిలేని చెయ్యడానికి పాంతరిక—శాస్త్రవిజ్ఞాన సంస్థను ఒకటి నెలకొల్పాలని, భారతదేశం ఈ తీర్మానంలో సమితిని కోరింది. అయితే ఈ తీర్మానాన్ని పాశ్చాత్యరాజ్యాలు ఆమోదించలేదు. ఓటు పెట్టగా, దీనికి అనుకూలంగా 24 మంది, ప్రతికూలంగా 34 మంది ఓటుచేశారు. 20 దేశాలు తటస్థంగా వూరుకున్నాయి. వ్యతిరేకంగా ఓటువేసినదేశాలలో పాకిస్తాన్, టర్కీ, ఫిలిప్పైనులు, థాంగ్ సైజా మొదలైన ఆసియా దేశాలువున్నాయి. జపాను, అఫ్ఘనిస్తాన్, ఇరాక్, కోర్డాన్, లిబియా, లెబెరియా, మలయా, సౌదీఅరేబియా, ట్యునీషియా, కాంబోడియా, యేమెన్ మొదలైన దేశాలువున్నాయి అంటే ఉత్తర అట్లాంటిక్ మండలందేశాలు, బాగాదు మనిలా సంధుల దేశాలు, దక్షిణ అమెరికా రాజ్యాలు, కలిసి భారతదేశం తీర్మానాన్ని ఓడించాయి.

ఆర్థర్‌లాల్ ప్రసంగం

భారతి ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ ఈ తీర్మానాన్ని గూర్చి మాట్లాడుతూ అణ్వస్త్ర పరీక్షలవల్ల సంప్రాప్తం అవుతున్న రేడియోశక్తియొక్క పరిణామాల్ని గూర్చి ఆటోహాన్స్ అన్న మాటలను ఉట్టంకించారు. "ఈ పరీక్షలవల్ల సంప్రాప్తమైన రేడియోశక్తియొక్క పరిణామంవల్ల, అప్పుడే లక్షలాది ప్రజలు మరణిస్తున్నారు. అందులో అనుమానం ఏమీ లేదు" అని ప్రొఫెసర్ హాన్స్ అన్నారు. ప్రొఫెసర్ హాన్స్ వంటి ప్రసిద్ధ శాస్త్రజ్ఞుని మాటలు విన్న అనంతరం గూడా సభ్యులు ఈ మా తీర్మానానికి వ్యతిరేకంగా ఎట్లా ఓటు చేస్తారో అని శ్రీ లాల్ అడిగారు. ఈ శాస్త్రజ్ఞుని మాటలవంటి మాటలు విన్నప్పుడు సమితి ఈ పరీక్షలను ఆపాలన్న కోర్కెను ఎట్లా తిరస్కరిస్తుంది? అని ప్రశ్నించారు. కాని, సమితి భారతదేశం తీర్మానాన్ని తిరస్కరించింది.

కుజెత్సోవ్ ప్రసంగం

రష్యాప్రతినిధి శ్రీ పన్నెట్సోవ్ భారతదేశం తీర్మానాన్ని బలపరిచారు. "పాశ్చాత్య రాజ్యాలు, ఈ తీర్మానాన్ని ఆమోదిస్తామంటే, రష్యా అణ్వస్త్ర పరీక్షలను ఆపివేస్తుంది" అన్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకు, నిజంగా నిరాయుధీకరణం కావాలని వుంటే, ఆ రాజ్యాలు తప్పకుండా, భారతదేశం తీర్మానానికి, అనుకూలంగా ఓటు చేయవలసి వుంటుందనిగూడా ఆయన అన్నారు.

పాశ్చాత్య రాజ్యాలకు ఆసక్తి ఇష్టంలేదు

శ్రీ పన్నెట్సోవ్ తూలనాడారు. పాశ్చాత్య రాజ్యాలకు, అణ్వస్త్ర పరీక్షలను ఆపడం ఇష్టంలేదు. అందువల్లనే ఆ దేశాలు భారతదేశం తీర్మానాన్ని ప్రతిఘటిస్తున్నాయి. అందుకే, ఆ రాజ్యాల ప్రతినిధులు, వీలో పూసలు చెప్పి, ఈ తీర్మానాన్ని త్రోసివేస్తున్నారు. వీరికి నిరాయుధీకరణం ఇష్టంలేదు. అందుకు అందుకు జారిపోతే, ఈ ప్రతిపాదనను కొడాంటున్నారు.

రష్యా తీర్మానం

సమితిలో సభ్యత్వం వున్న అన్ని రాజ్యాలతోను, నిరాయుధీకరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న రష్యా తీర్మానాన్నిగూడా సమితి తిరస్కరించింది. అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జ్, రష్యా సూచన, ఆచరణ దక్షంగా లేదన్నారు. ఈ తీర్మానానికి 9 మంది అనుకూలంగాను, 45 మంది ప్రతికూలంగాను ఓటుచేశారు. 24 దేశాలు తటస్థంగా వూరుకున్నాయి.

6 రాజ్యాల తీర్మానం

అరురాజ్యాల తీర్మానాన్ని (నిరాయుధీకరణ సంఘం సభ్యత్వాన్ని వృద్ధి చేసే తీర్మానాన్ని) కెనడా ప్రతినిధి శ్రీ జాన్ సెన్‌టోట్ సమితిలో ప్రతిపాదించారు. నిరాయుధీకరణం విషయమై పనిఏమీ జరగలేదంటే, అందుకు సమితి నిరాయుధీకరణ సంఘం స్వయాపరాధంగాని, జానికాలాకు ఉపసంఘం స్వయాపరాధంగాని కారణం కాదని, అయితే, ముందు జరగవలసి వున్న పనికి, ఈ స్వయాప నిశేషాన్ని గూర్చిన తీర్మానా అడ్డుకాకుండవలసే భావంతో కాను, ఈ తీర్మానాన్ని, ప్రతిపాదిస్తున్నామని అన్నారు.

అమెరికా సమర్థన

అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీకాబట్ లాడ్జ్ ఈ తీర్మానాన్ని బలపరిచారు. దీనికి అల్బేనియా తెచ్చిన సవరణను ఆమోదిస్తే, సంఘం స్వయాపరాధంలో సమసిపోతుందనే భావనమై పోతుందని వాదించారు. అరు రాజ్యాల తీర్మానం ప్రకారం ఏర్పడే నిరాయుధీకరణ సంఘంలో, రష్యా చేరనిపక్షంలో ప్రపంచశాంతి త్రిలో అ

ఆహారధాన్యాల ధరల స్థిరీకరణకు ఉన్నతాధికారసంఘాన్ని నియమించాలి

వాణిజ్యాన్ని క్రమబద్ధం చేయడానికే అదుపులు అమలుచేయాలని మెహతా సంఘ సిఫార్సు

క్రమపద్ధతిలో సంపూర్ణంగా జాతీయంకావడానికి మార్గం ఏర్పడాలి

న్యూఢిల్లీ, నవంబరు 19 ఆహారధాన్యాల ధరల స్థిరీకరణానికి అనుసరించవలసిన విధానం రూపొందించి, దానిని అమలుపరచడానికి జరపవలసిన చర్యలు ఎప్పటికప్పుడు నిర్ణయిస్తూ ఉండడానికి ఉన్నతాధికారాలు కలిగిన "ధరల స్థిరీకరణ సంఘం" నియమించాలని శ్రీ అశోకమెహతా అధ్యక్షుడుగా ఉన్న ఆహారధాన్యాల ధరల పరిశీలకసంఘం సూచించినది

ఈ సంఘం నివేదికను భారత ప్రభుత్వ ఆహారశాఖ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ పార్లమెంటుకు సమర్పించారు

సంపూర్ణమైన స్వేచ్ఛ కలిగిన వాణిజ్యానికి, కంట్రోల్సు పూర్తిగా విధించడానికి మధ్యగా ఉండే మార్గాన్ని ఆహారసమస్య పరిష్కారానికిగాను అన్వేషించాలని ఈ సంఘం అభిప్రాయపడినది. కంట్రోల్సు పూర్తిగా ఎత్తివేయడంకాని, పూర్తిగా విధించడంకాని పనికిరాదు కంట్రోల్సు నిర్బంధాలు విధించేటిగా కాక వాణిజ్యం క్రమబద్ధమైన విధంగా పాగటట్లు చూచేవిగా ఉండాలని సంఘం సూచించినది.

వచ్చే కొలది సంవత్సరాలలో విదేశాలనుంచి పాలుకు 20 లక్షలనుంచి 30 లక్షల టన్నులవరకు ఆహారధాన్యాల దిగుమతి చేయవలసినఅవసరం ఉంటుందని సంఘం సూచించినది.

ఆహారధాన్యాల సంఘం ఇంకా ఈ దిగువ సూచనలు చేసినది ఆరిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న దశలో ధరలలో మార్పులవస్తూ ఉంటాయి మొత్తంమీద ధరలు పెరుగుతూ ఉంటాయి.

ఆహారధాన్యాల ధరల నిర్ణీకరణానికి కాక హాధ్యమైనంతవరకు వాటికి సంబంధించిన ఇతర సరకుల ధరల స్థిరీకరణానికి కూడా కొనాడం ఇచ్చేరకం కంట్రోల్సు విధించాలి. అయితే ధరల వ్యవస్థను సమన్వయపరచడానికి పూనుకొనడం ఆచరణ సాధ్యమూ కాదు వాంఛనీయమూ కాదని సంఘం హెచ్చరించినది.

ధరల స్థిరీకరణ సంఘంతోపాటుగా, ఆహారధాన్యాల కొనుగోలుకు విక్రయానికి సంబంధించి ఆ సంఘం రూపొందించే విధానము, కార్యక్రమాలు అమలు పరిచడానికి తగిన వ్యవస్థను కూడా నెలకొల్పాలి

గోధుమలు, జొన్నలు నిర్బంధంగా సేకరించవలసిన అవసరంలేదు కాని దేశంలోని మిగుల ప్రాంతాలలో కనీసం ఆరు, ఏడు లక్షల టన్నుల బియ్యం సేకరించే నిమిత్తం కొంతవరకు నిర్బంధ సేకరణ విధానం అవసరం

కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఎస్ ఆర్ నేస్ పర్యటనగాను కార్యదర్శిగాను వ్యవహరించారు

దేశంలోని ప్రస్తుత ఆహార పరిస్థితిని 1955వ సంవత్సరం మధ్య భాగం నుంచి ఆహార ధాన్యాల ధరలు పెరగడానికి గల కారణాలను పరిశీలించదగునని వచ్చే కొలది సంవత్సరాలలో ఆహార ధాన్యాల అవసరం ఎంతవరకు పెరిగేది, దేశంలో ఆహారధాన్యాలు ఎంత మొత్తం లభ్యం అయ్యేది నిర్ణయించదగునని ఆ సంఘాన్ని కోరడమైనది

కొనుగోలుదారు శక్తిమానికి భంగం కలిగించకుండాను, ఆర్థికంగా వ్యయానికి అనుగుణంగా సరసమైన ధరల వ్యవస్థ నెలకొని ఉండడానికి దోహదం ఇచ్చేదిగాను అధికంగా ఉత్పత్తి చేయడానికి ఉత్పత్తిదారుకు తగు ప్రోత్సాహం ఇచ్చేదిగాను ఆహారధాన్యాలపాయి ఉంటేటట్లు చూడడానికి తగు పనులు చేయమనికూడా ఆ సంఘాన్ని కోరడం జరిగినది

ఆ సంఘాన్ని ఈ ఏడాది జూన్ నెలలో నియమించారు

ఆహార సమస్య సర్వతోముఖ పరిష్కారానికి ఆ సంఘం తాత్కాలిక చర్యలను, శాశ్వత చర్యలనుకూడా సూచించినది

'ధరల స్థిరీకరణసంఘం'

శాశ్వత చర్యలలో ప్రధానమైనది ఉన్నతాధికారాలు కలిగిన 'ధరల సిరీకరణ సంఘం' నియామకం దానిలో పాటుగా ఆహారధాన్యాల సేకరణ నిలువ క్రయ విక్రయాల వ్యాప్తి తగ్గించడానికి 'ఆహారధాన్యాల స్థిరీకరణ సంస్థ' నెలకొల్పాలని కూడా సంఘం సూచించినది

దేశంలో ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణకు ధరల సంఘం ఒక విధానం రూపొందిస్తుంది దానిలో భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖ, ఆర్థిక శాఖ వాణిజ్య పారిశ్రామికశాఖ రైల్వే శాఖ, జాతీయ ప్రణాళికా సంఘము, రిజర్వుబ్యాంకుల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు భారతప్రభుత్వ కార్యదర్శి హోదా కలిగిన అధికారి ఆ సంఘానికి అధ్యక్షుడుగా ఉంటారు

ఈ సంఘం ఆహారధాన్యాల ధరలనే కాక, దాటికి సంబంధించిన యితర సరకులు ఒటలు రసాయనిక ఎరువులు, ఇనుము, ఉక్కు మున్నగు సరకులు అన్నిటి ధరలనుకూడా పరిశీలిస్తుంది.

'ఆహారధాన్యాల స్థిరీకరణ సంస్థ'

ఇక 'ఆహారధాన్యాల సిరీకరణసంస్థ'ను ప్రారంభంలో నూరుకోట్ల రూపాయల మూలధనంతో నెలకొల్పవలసి ఉంటుంది ఇది కేంద్రప్రభుత్వ ఆహార శాఖకు అనుబంధశాఖగాకాని, చట్టబద్ధమైన సంస్థగాకాని, లేక వాణిజ్య సంస్థగాకాని పనిచేస్తుంది ఈ సంస్థ ముఖ్యమైన బాధ్యత ఇది: ఆహారధాన్యాల ధరలు సరసమైన స్థాయిలో ఉంటేటట్లు చూడడానికిగాను ఆహారధాన్యాలు కొనడము, విక్రయించడము సాగించడము

సలహాసంఘ నియామకం

కేంద్రప్రభుత్వ ఆహారశాఖకు ధరల స్థిరీకరణ సంఘానికి తోడ్పడడానికిగాను కేంద్ర ఆహార సలహా సంఘం నియమించాలనికూడా అశోక మెహతా సంఘం సూచించినది సలహా సంఘంలో వ్యవసాయ, వాణిజ్య పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, కార్మికులు, కొనుగోలు దారులు బాంకులు, సహకార సంస్థలు, ప్రముఖ రాజకీయ పక్షాల ప్రతినిధులు, ఆర్థిక శాస్త్రవేత్తలు సభ్యులుగా ఉంటారు సలహా సంఘం తన అభిప్రాయాలను ప్రభుత్వానికి ధరల స్థిరీకరణ సంఘానికి నివేదించి ధరల విధానాలు కార్యక్రమాలు రూపొందించడంలో ప్రభుత్వానికి ధరల సంఘానికి తోడ్పడుతుంది

ధరల భోగట్టా సంఘం

ఆహారధాన్యాల ధరలకు సంబంధించిన భోగట్టా అంతా సేకరిస్తూ ఉండడానికి ధరల భోగట్టా సేకరణ వ్యవస్థనుకూడా నెలకొల్పాలని అశోక మెహతా సంఘం సూచించినది

వచ్చే కొలది సంవత్సరాలలో పంటలు సూచీలుగా ఉండే సందర్భంలో విదేశాలనుంచి సాలుకు 20 లక్షల నుంచి 30 లక్షల టన్నుల వరకు ఆహారధాన్యాలు దిగుమతి చేయాలని, ఆహారోత్పత్తి పెంచడానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఉన్న కార్యక్రమాలు అన్నిటిని సత్వరమే అమలు పరచాలని కుటుంబనియంత్రణానికి దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం ప్రారంభించాలని అశోక మెహతా సంఘం సూచించినది

తాత్కాలిక చర్యలు

అశోక మెహతా సంఘం సూచించిన తాత్కాలిక చర్యలలో చౌక నియ్యం గుడాణాలు ప్రారంభించడం ఒకటి చౌక నియ్యం దుకాణాలను ప్రభుత్వ యాజమాన్యం క్రిందను వ్యక్తులు సంస్థలయాజమాన్యం క్రిందను సహకార సంఘాల యాజమాన్యంక్రిందను ప్రారంభించడము

ఆహారమండలాల ఏర్పాటు శాశ్వతమైన పద్ధతిని అమలులో పుంచాలని కూడా సంఘం సూచించినది

సంఘం ఇలా సూచించినది "దేశంలో ఆహారపరిస్థితి విషమించినది ఈ పరిస్థితి చక్కబరచడానికి ప్రాంతీయ తేడాలూనికి, రాజకీయఎత్తుల తేడాలూనికి అతీతమైన పద్ధతిని దేశ ఆహార కృషి సలుపవలసివున్నది సాధ్యమైనంతవరకు అధికారవ్యవస్థ చేయూతనిస్తే, మనదేశంలో నివసించేవారు ఆహారఉత్పత్తిని విశేషంగా పెంపొందించగలరనడంలో సూచీమాత్రం సందేహంలేదు భారతీయ పాడిపంటలు ప్రాథమికంగా శీఘ్రంగా నిర్మించడంలో ప్రపంచంలో మంచిదేశం ముందంజ వేసినది మన ఇంజనీర్లలో పరిమాణంగా భారతదేశంలోని వ్యవసాయదారులు కూడా ఆహారఉత్పత్తి పెంపొందించి ముందంజ వేయగలరని నిశ్చయించడమ్మ కాలవిలంబనం ఏమీ జరగకుండా దీనిని సాధించడమనేది అవశ్యకత ఉన్నదని నుత్రీంచడము, దేశవ్యాప్తంగా ప్రజలు అందరు ఆహారోత్పత్తి పెంచడానికికృషి సలుపు పూనుకు నేటట్లు చేయడము ఇందుకు అవసరం"

కంట్రోలు పద్ధతి

అశోక మెహతా సంఘం తన నివేదికలో ఇంకా ఇలా సూచించినది: "మహావిపత్కర సమయాలలోమాత్రమే యుద్ధం, క్షామం సంభవించినప్పుడు కాని, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పుడు కాని కంట్రోలు పూర్తిగా విధించదగ్గవి

"నిశ్శంకలమైన వ్యాపారం వాంఛనీయం కాదని గత కొలదిసంవత్సరాల అనుభవంవల్ల స్పష్టం అయినది దానివల్ల ధరలలో హెచ్చుతగ్గులు విపరీతంగా వుంటాయి ప్రణాళికాబద్ధమయిన అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అది ప్రతిబంధకంగా తయారుఅవుతుంది అయితే 1958 ముందువున్న పూర్తి కంట్రోలు విధానం కూడా ప్రస్తుత పరిస్థితులలో వాంఛనీయమైన పద్ధతి కాదు

ఆహారధాన్యాల దిగుమతి

"పంటలు సూచీలుగావుంటే సంవత్సరాల్లో కూడా విదేశాలనుంచి 20 లక్షల నుంచి 30 లక్షల టన్నులవరకు ఆహారధాన్యాలు దిగుమతి చేయవలసిన అవసరం ఉన్నది 1960 61 లో 790 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అవసరం అవుతాయి ఆ ఏడాది దేశంలో 770 లక్షల టన్నుల గింజలు ఉత్పత్తి కావచ్చు రెండవ ప్రణాళిక ఆఖరిని కూడ లోటు సాలుకు జాదాపు 20 లక్షల టన్నులు ఉంటుంది ద్రవ్యోల్బణం పెరిగితే ఆహారధాన్యాలు ఇంకా అధికంగా అవసరం అవుతాయి వాతావరణ పరిస్థితి ప్రతికూలిస్తే దేశంలో ఉత్పత్తి చాలవరకు తగ్గిపోయే అవకాశం ఉంది గింజలు సుప్రసరచుకొనే అలవాటున్న కారణంచేత యీ అవసరం యింకా అధికంగా ఉంటుంది

ధరలలో మార్పులు

"దేశంలో ఆరికవ్యవస్థ అభివృద్ధి చెందుతున్నది ఈ దశలో వివిధరకాల సరకుల ధరలకుమధ్య ఉన్న వ్యత్యాసాలు పెరుగవచ్చు సరఫరా, అవసరాలలో వచ్చేమార్పులవల్ల ధరలు తాత్కాలికంగా విశేషంగా పెరుగుతూంటాయి అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అమలుజరిగేకొలది యీ వ్యత్యాసాలు ఇంకా పెరగవచ్చు అందుచేత వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వాటిమూలంగా సమస్య భిదించకుండా నిరోధించడానికి పకౌలంలో చర్యలుజరుపుతూ ఉండడం అవసరం

వ్యాపారం జాతిపరం చేయడం

"ఆహారధాన్యాల వ్యాపారం జాతిపరం చేయడం అవసరం గుత్తివ్యాపారంపై ప్రభుత్వానికి కంట్రోలు లేకపోతే గింజల ధరల సిరీకరణం సాధ్యం కాదు క్రమంగా ఆహారధాన్యాల గుత్తవ్యాపారం అంతా జాతిపరం చేయడం మనలక్ష్యంగా ఉండాలి ఇది ప్రపంచంలో అపూర్వమైన విషయం ఏమీ కాదు

ధాన్య సేకరణ

"ఏదో ఒకరకమైన నిర్బంధ ధాన్య సేకరణకూడా అవసరం ద్రవ్యోల్బణం పెరుగుదల, ఆహార కొరత ఉన్నంతకాలమూ మార్కెటులో గింజలు కొనడంవల్ల ధరలు పెరుగుతాయి అలాంటప్పుడు కొనుగోలు నిలుపు చేయవలసి ఉంటుంది అందువల్ల నిలవలు తగిపోకుండా చూడడానికి పేదవారికి సరసమైన ధరలకు గింజలు లభ్య అయ్యేటట్లు చూడడానికి ఏదో ఒకవిధమైన నిర్బంధ సేకరణ అవశ్యకం అవుతుంది

"ఇందుకు కొన్ని ప్రాంతాలను ప్రత్యేకించడం ఎగుమతిచేసే నిమిత్తమై ఆహారాలలో ఆహారధాన్యాలు కొనే అధికారం ఆహారధాన్యాల సిరీకరణ సంస్థకు మాత్రమే ఇవ్వడము మంచిది

"ఎప్పుడూ 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలు - పగం గోధుమలు, పగం బియ్యం - నిలవచేసి ఉండడం ప్రభుత్వ విధానం ఇప్పుడు అందులో పగం మాత్రమే నిలవలో ఉన్నది ఆ కారణంచేత నిలవలు ఆ సాయికన్న తగ్గకుండా చూడడానికి ఎప్పటికప్పుడు తగు మొత్తాలు సేకరిస్తూ ఉండడం అవసరం

ఆహారోత్పత్తి

"రెండవ పంచవర్ష ప్రణాళికాలంలో అదనంగా సుమారు 108 లక్షల టన్నుల ఆహారధాన్యాలు మాత్రమే ఉత్పత్తి కావచ్చు ఇది లక్ష్యంగా నిర్ణయించుకొన్న మొత్తంలో మూడవవంతు అంతకూ త్రించేటి లక్ష్యం మార్చుకోవాలని మేము చెప్పడం లేదు ఉన్న పారుదల సంపద అంతా వినియోగిస్తే లక్ష్యం సాధించవచ్చు"

రెండవ ప్రణాళికలోని ఆహారోత్పత్తి పెంచే కార్యక్రమాలు అమలు పరిచడానికి ఆశోక మెహతా సంఘం చాలా సూచనలు చేసినది భారీ నీటిపారుదల ప్రణాళికలు, మధ్యతరగతి, చిన్న నీటిపారుదల ప్రణాళికలు, శ్రేష్ఠమైన విత్తనాల సరఫరా, రసాయనిక ఎరువుల ఉపయోగము, అడవుల పరిరక్షణ భూమి వినియోగము, భూమి అభివృద్ధి పరచి సాగుకు యోగ్యమైనదిగా చేయడము, సామాజిక అభివృద్ధి, జాతీయ విస్తరణ కార్యక్రమము, భూమిసంస్కరణలు పకుపరచుట, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన పథకాల విషయంలో సంఘం అనేకసూచనలు చేసినది

సంస్కృత పరీక్షల ఫలితాలు

చిత్తూరు, నవంబరు 19 సంస్కృత భాషా ప్రచారిణీ ధర్మపరిషత్తు నవంబరు 14 15 తేదీలలో జరిపిన వివిధ సంస్కృతి పరీక్షలలోను దిగువ కనుబరచిన క్రమ సంఖ్యలుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు

పరిచయ

ప్రథమశ్రేణి 4 27 28 30 81 62 63 64 65 72 75 76 77 80 81 83 84 85 87 120 149 150 151 152 156 184 186 204 207 208 209 210 211 212 213 216 248 249 255 264 267 270 278 288 291 296 300 306 325 351 358 359 374 376 396 398 403 404 405 406 407 408 409 412 414 415 417 419 421 424 425 434 439 440 441 443 445 447 449 451 452 454 485 489 495 498 499 501 511 512 518 514 515 520 522 523 536 537 538 539 546 553 554 559 562 571 591

ద్వితీయశ్రేణి 1 29 32 33 35 37 38 42 44 61 70 71 76 74 84 90 94 101 123 124 148 153 154 155 187 203 205 206 214 245 247 252 254 268 269 272 280 281 282 284 285 287 288 292 298 304 317 326 348 349 350 352 353 354 355 361 363 366 373 375 378 379 381 382 387 393 402 428 430 431 446 448 453 484 486 487 488 494 497 500 516 517 518 519 521 524 535 541 542 557 563 564 568 573 598 596

తృతీయశ్రేణి 8 26 34 36 39 40 48 78 79 96 104 121 185 215 250 251 271 286 289 290 293 295 297 299 302 360 362 365 385 386 388 389 390 411 422 432 436 437 444 479 480 481 491 492 493 525 540 544 547 548 555 556 565 567 572 590 592 594 595

అభిజ్ఞ

ప్రథమశ్రేణి 112 126 162 311 313 315 318 332 459 463 465

ద్వితీయ శ్రేణి : 6 52 53 67 109 116 130 136 130 148 150 163 168 170 171 174 176 188 193 222 228 225 256 257 258 259 275 308 309 310 316 319 322 330 334 340 345 347 370 391 461 466 467 472 502 526 527 531 545 574 579

తృతీయశ్రేణి 5 7 10 11 12 17 19 20 21 22 54 55 56 57 58 59 111 117 125 127 128 135 137 140 160 164 166 172 189 192 224 225 227 232 233 274 277 278 307 328 324 327 329 331 333 337 338 339 357 368 369 371 372 373 384 392 400 401 456 458 475 528 529 530 532 533 534 576 577 578 580 581 584 587 588 598 602

విచక్షణ

ప్రథమ శ్రేణి 145 146

ద్వితీయశ్రేణి : 181 238 600 604

తృతీయశ్రేణి 49 147 180 194 195 237 239 240 260 261 341 510 601

సమర్థ

ద్వితీయశ్రేణి 24

తృతీయశ్రేణి 246

పరిచయాలలో యం డి సుగంధవల్లి (408) అభిజ్ఞలో కె రంగనాథన్, (318) విచక్షణలో యస్ ఆర్ లలితామణి (146) ప్రథమశ్రేణిలో ప్రథమ సాధాలు పొందారు వీరికి బహుమతులు కూడా లభిస్తాయి

కాంగ్రెసు ఎన్నికోద్యోగి నిర్ణయంపై ఫిర్యాదు

తిరుత్తిని నవంబరు 18 తాలూకా మండలి కాంగ్రెసు ఎన్నికలకు సహాయ ఎన్నికోద్యోగి శ్రీ యం జయరామరెడ్డి మొన్న అభ్యర్థి పత్రాలు స్వీకరించారు పరిశీలనలో కొన్నిటిని త్రోసిపుచ్చారు దీనిపై ఫిర్యాదులు చేయడం జరిగింది జిల్లా కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ కె గంగా రామరెడ్డి విన్న వచ్చి విచారించి వెళ్ళారు

బాలలపట్ల నెహ్రూ ప్రేమానురాగాలు

ఏలూరు సభలో ప్రశంస

ఏలూరు, నవంబరు 17: బాలానంద సంఘం తమ తృతీయ వార్షికోత్సవాన్ని శ్రీ నెహ్రూ 69 జన్మదిన సందర్భంలో జరుపుకున్నారు శ్రీమతి మాలూరు యుక్తమ్మ స్వాగతమిచ్చారు సిరంజీవి జాయ్ తేనియల్ జాతీయ పతాకం ఎగురవేసింది పురవీధులలో గొప్ప వూరేగింపు చేశారు

సభకు జె ఆనందకుమార్ అధ్యక్షత వహించారు. చిరంజీవి కె రాంబాబు చేత హుస్సేన్, ప్రసంగిస్తూ బాలలపట్ల శ్రీ నెహ్రూ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధా కృషులకు హర్షం వెల్లడించి తమ కృతజ్ఞత తెలిపారు

తుల్లాతి సోదరులు, ఉమా ఈశ్వరి, మొదలగువారు వినోద, నృత్య, ప్రదర్శనలలో పాల్గొన్నారు శ్రీ కె శేషరావు బాలానంద కార్యక్రమాలు వివరించారు

ఒంగోలు

బాలికా మాధ్యమిక పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయినులు శ్రీ డి రాఘవరావు అధ్యక్షతన నెహ్రూ జన్మదినోత్సవం జరిపారు. శ్రీమతి వి వి యస్ లక్ష్మి స్వాగతమిచ్చారు వి వి ఆర్ పురపాలకోన్నత పాఠశాలలో శ్రీ యం రామయ్య అధ్యక్షతన సభ జరిగింది శ్రీ రాఘవరావు మాట్లాడారు

స్వతంత్ర నాగరాజ్యం ఘోష హెచ్చరిక

విజయవాడ నవంబరు 19 స్వతంత్ర నాగరాజ్య స్థాపనకు నాగజాతీయులు ముఖ్యంగా ఖతో పన్నుతున్న కుట్రలను జాగ్రత్తగా గమనించాలని జనసంఘ అధ్యక్షుడు శ్రీ దేవి ప్రసాద్ ఘోష్ నేడు ఒక హెచ్చరిక చేశారు

పల్మోట్కర్ వైద్యపాఠశాల

హైదరాబాదు, నవంబరు 19 ఇప్పుడువున్న స్థితిలో రాధాబాయి పల్మోట్కర్ వైద్య పాఠశాలను ప్రభుత్వం గుర్తించదలచలేదని శ్రీ కళా వెంకటరావు వామిలాల గోపాలకృష్ణయ్యకు చెప్పారు దానిని సంపుటీకరణ వైద్యశాలగా మార్చేవిషయం యోచనలో వుందని మంత్రి తెలియచేశారు

పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం పెట్టే షరతులకు లోబడి పనిచేస్తే అది శాశ్వతమైన ఏర్పాటు కాగలదనీ లేకపోతే నూతన పథకం క్రింద ఇచ్చిన సౌకర్యాలను రెండుమూడు సంవత్సరాలయినతరువాత ఉపసంహరిస్తారనీ ఉపప్రశ్నలకు సమాధానంగా మంత్రి చెప్పారు

ఈ సంస్థను తీసుకొనే విషయం ఆలోచనకే రాదనికూడా అయన అన్నారు

ముందుగా ప్రభుత్వంతో సంప్రదించకుండా ఇల్లాంటి పొరపాటికి దిగకుండా చూస్తారా అన్న ప్రశ్నకు మంత్రినుండి సమాధానం లేదు

కొల్గేట్ క్లోరోఫిల్ టూత్ పౌడర్

వాడితే

సజైతన్య క్లోరోఫిల్ వల్లనుండే పూర్తి ప్రయోజనాలు



మీకే మైనా మంచి జరిగితే సజైతన్య క్లోరోఫిల్ దిక్కుదానివల్లనే!

దుర్గంధ నివారణ! నోటిలో చెడు వాసన పుట్టనివ్వదు. త్వరగా, పూర్తిగా మనిచేసి నోటిని శుభ్రంగా వుంచుతుంది.

దంతక్షయంనుంచి రక్షణ! ప్రమాదకరమైన అన్లాలను తొలిగిస్తుంది.

చిగుళ్లను గట్టి పరుస్తుంది! చిగుళ్ల రక్షణ క్లోరోఫిల్‌వల్ల చేకూరుతుంది.

*నీళ్ళలో కరగిపోయే క్లోరోఫిలికలు కలిగి

అమూల్యమగు తెల్లనితెలుపు



మేట్టూరు మల్లులు & లాంగ్‌క్లాత్‌లు

నిశితమైన, సరసమైన వెలలకు అమ్మబడుతాయి

METTUR INDUSTRIES LTD. METTUR MULL

మేట్టూరు ఇండస్ట్రీస్ లిమిటెడ్

మేకేజింగ్ ఏజెంటులు,

W A బియర్డ్‌సెల్ & కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్,

మద్రాసు-1



అతను పారిస్ మిరాయికోసం వెళ్లాడు

అది ఆశ్చర్యం కాదు! పారీవారి మిఠాయి ఎంతో తమ్మగా ఎంతో స్వచ్ఛంగా వుంటుంది కనుక దానిమీదికి మనస్సు పోకుండా నిగ్రహించుకోలేము నేరే పారీ మిఠాయి ఇంటికి తీసుకు వెళ్లండి మీ కుటుంబీకులందరికీ సంతోషంగా ఉంటుంది

ఉత్పత్తిదారులు: పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్ మద్రాసు

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే డిపార్టుమెంటు వారిచే వడుపబడు శాఖాహార ఫలహారశాలలకు ఈ కింది అయిటములను సరఫరాచేయుటకు లీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగ్ బ్రాంచి) దక్షిణ రైల్వే, పార్కుటౌన్ మద్రాసు - 3 వారిచే వేరు వేరుగా సీలుచేసిన టెండర్లను నిర్ణయించిన ఫారములో అందుకొనెదరు.

వరుస నెం	సరకు పేరు.	శాఖాహార ఫలహార శాలలు	యేడాది కంట్రాక్టు ప్రారంభ మగు తేది
1	పాలు వెన్న కాచిన నెయ్యి	గూడూరు	21 1 58
2.	పాలు	మధుర	21 1 58
3	పాలు	హుబ్లి	11 2 58
4	పాలు	బెంగళ్ళూరు	20-2 58
5	వంటనెయ్యి - మంచిది అగ్ మార్కు అయిన	శాఖాహార ఫలహారశాలలన్నిటికి మద్రాసు, రాయపురమందలి రిఫ్రెషుమెంటు రూములు గోడవున్ వందు	21-1 58

పీరా వంటినెయ్యిని సప్లయిచేయు కంట్రాక్టునకు చెల్లించవలసిన బయానా మొత్తము రు 500/ పాలు, వెన్న కాచిన నెయ్యి సప్లయిచేయు కంట్రాక్టులకు చెల్లించవలసిన బయానా మొత్తము రు 150/-

టెండరు ఫారములు యీ క్రింది పంతకము దారువారి ఆఫీసువందు ఫారము 1 టికి అయిదు రూపాయల వంతున స్వయముగాగాని లేక పోస్టుద్వారాగాని చీఫ్ కాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు 3, వారికి చెల్లించవలెను.

టెండరు ఫారములు యితరులకు మార్చగూడదు వారికి చెల్లించిన సొమ్ము తిరుగు రాదు టెండరు ఫారములు 6-12-57 లేదీ 8 గంటల పైగా అమ్మబడవు ఒక్కొక్క శాఖకు వేరువేరు టెండరు ఫారములు పంపవలెను టెండరువందు పాలకు, లేక వెన్న కాచిన నెయ్యి, లేక రెంటికి లేక రెండు కోరినచోట రెంటికిని సమాదు సర్పవచ్చును. ప్రతి టెండరుకు బయానా సొమ్ము చెల్లించుటకు ఆఖరు లేది 12 12 57 మ॥ 8 గంటలు టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు లేది 19 12 57 దాఖలైన టెండర్లు 24 12 57 పా॥ 8 గంటలకు తెరువబడును

పెక్కులు, పోర్టర్లు, ఆర్డర్లు, డిమాండు డ్రాఫులు, టెండరు ఫారము ఖరీదు క్రిందగాని, బయానా సొమ్ము క్రిందగాని అంగీకరింపబడవు పైన తెలిపిన మొత్తములు చీఫ్ కాషియర్ దక్షిణ రైల్వే, మద్రాసు 3, వారికి చెల్లించవలెను. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు 3, వారికి పంపిన సొమ్ము అంగీకరింపబడదు

టెండరు ఫారముల వెంట, రాబడిపన్ను చెల్లించిన సరిఫికేటు నిర్ణీతఫారములో ధృవీకరించి పంపవలెను ఇతర వివరములకు, టెండరు ఫారములలో తెలిపిన సరకులు, నిబంధనలు గమనింప కోరడమైనది

కుటా: పైన తెలిపిన శాఖాహార ఫలహార శాలలకు సప్లయి చేసిన పాలు, వెన్న కాచిన నెయ్యి రొక్క ఖరీదు ప్రతిదినము అప్పటికప్పుడే చెల్లింపబడును కాని యీ పద్ధతి మార్చునకు లోబడియుండును

మద్రాసు 8
18 11 57

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

బ్రిటన్ ఆస్తికి నష్టపరిహారం

చెల్లించడానికి ఈజిప్టు అంగీకారం

రోమ్, నవంబరు 18 క్రిందటి ఏడాది అంగ్లో ఫ్రెంచి సైన్యాలు సూయజ్ ప్రాంతంపై దురాక్రమణ జరిపిన సందర్భంలో ఈజిప్టులోఉన్న బ్రిటిష్ ఆస్తులను ఈజిప్టు స్వాధీనపరచుకొన్నది

బ్రిటన్‌లో ఈజిప్టుకుఉన్న స్టెర్లింగ్ నిలువలను బ్రిటన్ స్తంభింపజేసినది ఆ నిలువలను విడుదలచేయడానికి బ్రిటన్ అంగీకరించినదనీ బాటిలోంచి తాను వశపరచుకొన్న బ్రిటిష్ ఆస్తులకు నష్టపరిహారం చెల్లించడానికి ఈజిప్టు సమ్మతించినదని ప్రకటించారు.

ఈ ఉభయ దేశాల ప్రభుత్వాల ప్రతినిధులు ఆర్థిక వ్యవహారాలు గురించి కొన్నాడు సంభాషణలు జరుపుతున్నారు బ్రిటన్ విడుదలచేసే మొత్తంలోంచి బ్రిటిష్ ఆస్తులకు నష్టపరిహారం చెల్లించడానికి ఈజిప్టు సిద్ధంగా ఉన్నదనీ ఈజిప్టు ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ హసన్‌జకీ చెప్పారు. అయితే బ్రిటన్ ఎంతమొత్తం విడుదల చేసేది కాని, ఈజిప్టు ఎంత నష్టపరిహారం చెల్లించేది కాని ఇంకా నిర్ణయం కాలేదని ఆయన చెప్పారు

స్టెర్లింగ్ నిలువల విడుదలతోపాటు అంగ్లో-ఫ్రెంచి సైన్యాతీ దురాక్రమణ మూలంగా సంభవించిననష్టానికి బ్రిటన్ పరిహారం చెల్లించాలనికూడా ఈజిప్టు కోరుతున్నది బ్రిటన్ సూయజ్ ప్రాంతంలో విడిచిపోయిన కట్టడాలకు ఆయుధసామగ్రికి ఈజిప్టు నష్టపరిహారం చెల్లించాలని బ్రిటన్ కోరుతున్నది

దక్షిణాఫ్రికా బట్టల మిల్లుల మూత

రంగు జాతుల పనివారి సమ్మె

జోహెనిస్‌బర్గ్, నవంబరు 18 బట్టలమిల్లులలో కొన్ని ఉద్యోగాలు యూరోపియనులకు కేటాయించే చట్టం పట్ల నిరసనగా 14,500 మందికి పైగా రంగుజాతుల పనివారు సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మె ఫలితంగా దేశంలోని 800 బట్టలమిల్లులలో 200 మిలలు మూసివేశారని దక్షిణాఫ్రికా బట్టలమిల్లుల పనివారి సంఘం ప్రతినిధులు చెప్పారు

ట్రాన్స్‌వాల్‌లో, కింబర్లీ, పోర్ట్ ఎలిజబెత్ పట్టణాలలో సమ్మె మూడో మూడువంతులు సఫలమైనదని సంఘాధ్యక్షులాలు కుమారి అన్నా షీపర్స్ చెప్పారు. 14 500 మందికి పైగా ఆఫ్రికన్ పనివాడు, ఆసియాజాతుల పనివారు బట్టాన్ని నిరసిస్తూ ఈరోజు ప్రారంభించిన సమ్మె ఏడు రోజులపాటు జరగనుంది. సమ్మెవల్ల పరిశ్రమకు చాల దెబ్బ తగులుతుందని, కొన్ని మిల్లుల బట్టల తయారీ నిలుపుచేయవలసి వస్తుందనీ కుమారి షీపర్స్ అన్నారు. "ఉద్యోగాలు కేటాయించే పద్ధతి పాగదనీ ఋజువు పరచిన తర్వాతే కార్మికులను తిరిగి పనిలోచేరమని కోరమన్నాము. పరిశ్రమ స్థంభింపచేయడం మా ఉద్దేశం కాదు" అని కూడా ఆమె చెప్పారు.

జోహెనిస్‌బర్గకు 10 మైళ్ళ దూరంలోవున్న జెర్మిస్టన్‌లో బట్టల తయారీ నిలచిపోవడంతో చాల మంది యూరోపియన్ పనివారిని ఉద్యోగాలనుంచి తొలగిస్తున్నట్లు యజమానులు తెలియపరచారు.

పారిశ్రామిక సామరస్యం చట్టం క్రింద బట్టల పరిశ్రమలో యీ దినుక సూచించిన అయిదు రకాల ఉద్యోగాలను యూరోపియనులకు కేటాయించారు యంత్రాలువడిపేవారు సూపర్‌వైజర్లు, కట్టర్లు, ఛాపర్లు టేబుల్ పనివారు

పరిశ్రమలో ఉన్న మొత్తం ఉద్యోగాలలో ఇవి భగం వరకు వున్న మిల్లులలో ఇప్పుడు వున్న కార్మికుల సంఖ్య 47 000 వారిలో అధిక సంఖ్యాకులు ఆఫ్రికనులు ఆసియావారు

'అధికారి సామర్థ్యంపై దీర్ఘవిమర్శ కూడదు'

న్యూఢిల్లీ నవంబరు 18: లోక్‌సభలో పౌరవిమానయానం బడ్జెటుపై చర్చ జరిగినప్పుడు, యీశాఖ శాశ్వతకార్యదర్శి తక్షణ వ్యవహారాలు తెలియని రాష్ట్రాలనుంచి వచ్చారని, అనధికారపక్షపాతి శ్రీ ఉమావరణ్ పట్నాయక్ విమర్శించారు దీనితో వాగ్వాదాలు చెలరేగాయి.

దీనిపై రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ రఘురామయ్య మాట్లాడుతూ, స్వయంగా తమను సమర్థించుకునేందుకు సభలో లేనటువంటి అధికారులపై వ్యక్తిగతంగా విమర్శ జరగకుండా సభాధ్యక్షుడు చర్యతీసుకోవాలని కోరారు

ఒకఉద్యోగిగానీ ఆమాటకువస్తే మంత్రి అయినప్పటికీ అనుభవం లేని వాడని తెలపటానికి సభ్యులకు హక్కు ఉన్నదని, శ్రీ పట్నాయక్‌ను సమర్థిస్తూ, శ్రీ జైపాల్ సింగ్ (ఝార్ఖండ్) అన్నారు

ఒకఉద్యోగి సామర్థ్యాన్ని గురించి సభ్యులు కేవలం అభిప్రాయం వ్యక్తం చేయటం నిషిద్ధంకాదనీ అయితే యీ అంశాన్ని పొగడియటానికి మాత్రం, సభ్యులకు అధికారంలేదనీ, సభాధ్యక్షతవహించిన శ్రీ ఉపేంద్ర జాఫ్ బర్మన్ ఆదేశించారు

కాశ్మీర్‌లో విద్రోహ చర్యలు

పాకిస్తాన్ చేయిస్తున్నదని హవల్దార్ కథనం

శ్రీనగర్ నవంబరు 18 కాశ్మీర్‌లో విద్రోహచర్యలు జరపడానికి పాకిస్తాన్ ప్రభుత్వం తమని పంపించినదని పాకిస్తాన్ సైన్యం హవల్దార్ ఒకడు ఈ వేళ కాశ్మీర్ పోలీసు అధికారుల దగ్గిర తన తప్పు ఒప్పుకున్నాడు

కొద్ది రోజులకు పూర్వం యుద్ధవిరమణ సంధి పరిహద్దుల్లో రహస్యంగా బాంబులు పేడుతూంటే ఇతణ్ణి కాశ్మీర్ పోలీసులు నిర్బంధించారు

కాశ్మీర్‌లో మతిసామరస్యం చెడగొట్టడానికి శాంతిభద్రతలకు భంగం కలిగించడానికి వీలుగా విద్రోహచర్యలు జరిపించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఒక సంస్థ ఏర్పాటు చేసినదనికూడా ఇతడు చెప్పాడు

కొన్నిరోజులకు పూర్వ కుర్షీద్, యేహ్యా అనే ఇద్దరు పాకిస్తాన్ గూఢచారులను కాశ్మీర్ పోలీసులు నిర్బంధించారు.

తాము గూఢచారులమే అనీ కాశ్మీరులో నీటిలో విషం కలపడానికీ, మతి కల్లోలాలు రెచ్చగొట్టడానికీ పాకిస్తాన్ ప్రభుత్వం తమర్ని పంపించిందనీ వీరిద్దరు అంగీకరించారు

ఈ వ్యక్తులిద్దరు ఇచ్చిన కూపీనిబట్టి కాశ్మీర్ పోలీసులు రహస్యంగా దాచిన ఒక పెద్ద ప్రేలుడు వస్తువుల గిడ్డంగి పట్టుపడ్డారు.

ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన ప్రేలుళ్లతో తమకుగాని పాకిస్తాన్ ప్రభుత్వానికిగాని ఎలాంటి సంబంధము లేదని పాకిస్తాన్ విదేశాంగశాఖామంత్రి భిద్రకౌముండీ చర్చల్లో అన్న మాటలన్నీ పట్టి అబద్ధాలని ఈగూఢచారులు చెప్పిన మాటలవల్ల స్పష్టపడుతున్నదని కాశ్మీరు అధికార వర్గాలు వ్యాఖ్యానించారు

బక్షీ, సాదిక్ పక్షాల మధ్య కొట్లాట

శ్రీనగర్ నవంబరు 18 స్థానిక సంస్థల ప్రాంతీయ సంఘాల ఎన్నికలకు దరఖాస్తులను దాఖలుచేసేందుకు పోంపిర్ నగరానికి వచ్చిన జాతీయపక్ష సభ్యులకు, ప్రజాస్వామ్య జాతీయ పక్షం పమర్థించే పౌరసంఘ సభ్యులకు మధ్య ఘర్షణ జరిగింది కాశ్మీర్ మాజీ రెవెన్యూమంత్రి మీర్ ఖాసిం, మాజీ సభాపతి రెంతోకు గాయాలుతగిలాయి

ప్రజాస్వామ్య జాతీయ పక్షం ఈరోజు జరిపిన ఊరేగింపులో ఈ సంఘటన జరిగింది ఈ సంఘటనపై విచారణ జరిపించవలసిందని ప్రధాని నెహ్రూకు జాతీయ ప్రజాస్వామ్యపక్ష నాయకుడు శ్రీ సాదిక్ విజ్ఞప్తిచేశారు.

నర్సుల సంఘాల సవరణ బిల్లు

రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ నవంబరు 18 నర్సుల సంఘాల సవరణ బిల్లుపై ఈవేళ రాజ్యసభలో కొంతవరకు చర్చ జరిగింది నర్సుల ఉద్యోగ పరిస్థితులు బాగుచెయ్యాలనీ, వారికిచ్చే శిక్షణ పద్ధతులలో ఏక ప్రమాణంఏర్పాటుచెయ్యాలనీ, రాజ్యసభ సభ్యులలో అన్ని వర్గాల వారు కోరారు.

ఈ సవరణ బిల్లు నర్సుల సంఘాల సభ్యత్వసంఖ్య పెంచాలనీ నర్సుల కోసం భారతదేశంలో అంతటా ఒకే రకపద్ధతు ఏర్పాటు చెయ్యాలనీ ప్రతిపాదిస్తున్నది.

ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ జి పి కర్మార్కర్, నర్సుల శిక్షణలో ఉత్తమ ప్రమాణాలేర్పరచడంకోసం భారత ప్రభుత్వం ప్పుడు ప్రయత్నిస్తూనే ఉన్నదనీ, నర్సులు ఎక్కువగా కావాలనికూడా గుర్తించారనీ అన్నారు ఈ బిల్లు పై చర్చ ఇంకా పూర్తి కాలేదు

జనతా భీమాపథకం

దేశమంతటా వర్తింపు

న్యూఢిల్లీ, నవంబర్ 18 జనతా భీమాపథకాల ఏర్పాటు బిల్లు ఏర్పడిన అనుభవాన్ని బట్టి యీపథకం దేశానికంతటికీ వర్తింపజెయ్యాలని నిర్ణయించామని శ్రీ కె టి కె తంగమణి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి భగత్ ఈవారిలోక్ సభలో అన్నారు

1957 అక్టోబర్ 28 తేదీ లోగా 63 లక్షల రూపాయలు బిలువచేసే పాలిసీలు జారీచెయ్యడం జరిగిందనీ, వీటి కోసం 7 రాష్ట్రాలలో 14 జనతా భీమా పథక కేంద్రాలు ప్రారంభించామనీ శ్రీ భగత్ శ్రీ అవిరుద్ధసింహ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

అంతర్జాతీయ పత్రికా రచయితల రాయబారం

మద్రాసు, నవంబరు 19 భారతదేశంలో పర్యటన చేయటానికి రాల అంతర్జాతీయ పత్రికారచయితల రాయబారం మద్రాసుకు డిసెంబరు 1 వ తేదీని వచ్చి 8 వ తేదీవరకు గడుపగలరు ఈ రాయబారంలో 90 పత్రికా రచయితలు పతీ సమేతంగా పర్యటిస్తున్నారు

నంద్యాల వ్యవసాయ పాఠశాలను ఇటీవల గవర్నరు శ్రీ సాచార్ శ్రీమతి సాచార్ సందర్శించారు

లాలాగూడా (సికింద్రాబాదు) రైల్వే కర్మాగారంలో పొదుపు ఉద్యమానికి మంత్రి శ్రీ మొహిదీనవాజ్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు

ఆంధ్రప్రదేశ్ బాలల ఉత్సవాలలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి



గుంటూరు అరండల్‌పేటలో శ్రీ గుడిపాటి శ్రీరామమూర్తి భాగవతార్ సంపూర్ణ రామాయణ హరికథా గానాన తెరం జరిపిన సన్మానసభలో కుడి నుంచి రెండవవారు శ్రీ భాగవతారు ఈ సందర్భంలో బాలికావేషం ధరించి నాట్యం చేసిన (6 ఏళ్లు) రంగనాయకూడా ఉన్నారు



రాయదుర్గంలో శ్రీ విరాట్ పోతులూరివీరబ్రహ్మస్వామి మఠాధిపతి శ్రీనివాస స్వాములవారికి శ్రీ భీమలింగప్ప, శ్రీవీరప్పచారి ఒక శబ్ద విపులీకరణయంత్రాన్ని సమర్పించారు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radha Krishna at the Andhra Patrika Press 6&7 Thambu Chetty St Madras 1 Editor S. Sambhu Prasad

ప్రజల త్యాగాలకు కూడా పరిమితివుంది

ద్వితీయప్రణాళికఅమలు దేశ్‌ముఖ్ అభిప్రాయం

పాట్నా నవంబరు 18 తాజా అంచనాలనుపరించి రెండవ ప్రణాళికలోటు 800 కోటనుండి 1600 కోట్లు అయ్యే సూచనలుపున్నా ప్రణాళికలోని ప్రధాన కార్యక్రమం అమలుజరగటం అవసరం అని విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ పి డి దేశ్‌ముఖ్ చెప్పారు.

పాట్నా విశ్వవిద్యాలయం విద్యార్థుల సభలో మాట్లాడుతూ ప్రజల త్యాగానికి పరిమితి అయిపోయిందనీ ఇక ఆశ విదేశ సహాయమే అని అన్నారు

అనుకున్నంతగా విదేశ సహాయం వస్తుందని నమ్మకంలేదు ఒకవేళ అందినా అది దేశ విదేశ వినిమయానపరాలకే సరిపోదు ద్వితీయ ప్రణాళికలోటు చూస్తే చాలా ప్రమాదంగా వుంది అనుకోని పరిణతులు రావటం అత్యుత్సాహం ఇందుకు కొంత వరకు కారణం పాకిస్తాన్‌తో సంబంధాలు చెడిపోవటంవలనా పాకిస్తాన్ సరఆయుధాల సరఫరా వలన ప్రణాళికలో ద 800 కోట్లు తగించి రక్షణకు ఖర్చు చేయవలసి వస్తోంది విదేశ వినిమయం అజాగ్రత్తి వాడకం వ్యవసాయోత్పత్తి పెరగక పోవటం కూడా లోటు ఎక్కువ అవటానికి దోహదమైంది సంపన్నమైన దేశాలు సహాయం చేయవలసిన సమయం ఇది లేనివారు తమ జీవన ప్రమాణాన్ని తగ్గించుకొని సహాయపడకుండగదా తనకుమాలిన ధర్మం లేదు గదా" అని చెప్పారు

రైల్వేస్టేషనులలో ప్రేలుడు

కారణాల వివరణ

న్యూఢిల్లీ నవంబరు 18 కాన్పూర్, అసన్‌సోల్ స్టేషన్‌లలో ఈ మధ్య మందుగుండు సామగ్రి ప్రేలుడుకు కారణం ఆ సామగ్రిలో ప్రేలుడు పదార్థాలను అధికంగా పెట్టడమేనని ఈ రూడు ప్రాంతాలనుండీ అందిన నివేదికలవల్ల తెలుస్తోంది రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ ఈ నివేదికలను లోక్ సభకు సమర్పించారు.

అమెరికా ఆర్థిక నిపుణుల రాయబారం

మద్రాసు నవంబరు 19 భారతదేశ ఆర్థికపరిస్థితినిగురించి తెలుసుకోటానికి యీ దేశంలో ప్రస్తుతం పర్యటిస్తున్న అమెరికా ఆర్థిక నిపుణుల రాయబారం యీ నెల 22 వ తేది మద్రాసు నగరానికి వచ్చి 25 వ తేదివరకు గడుపుతుంది ఈ వ్యవధిలో ఆ రాయబారం నైవేలి మహాబలిపురం పెరంబూరు రైలుపెట్టెలకర్మాగారం, అంబత్తూరులో టి వి పెట్టెల కర్మాగారం మరేగాక సమాజవికాసకేంద్రాలను కూడా చూస్తారు

కామన్వెల్తు పార్లమెంటరీ సమావేశం

బొంబాయి, నవంబరు 18 కామన్వెల్తు దేశాల పార్లమెంటరీ సమావేశం భారతదేశం, శ్రీలంక పాకిస్తాన్‌ల ఎమిషీ ఆధ్వర్యంలో డిసెంబర్ 2 లగాయితు 10 వరకు ఢిల్లీలో జరుగుతుంది ఈ సమావేశానికి 125 మంది ప్రతినిధులు వస్తారు

అంతర్జాతీయ నాటకోత్సవాలు

పారిస్, నవంబరు 18 1958 మార్చిలో యిక్కడ జరగనున్న అంతర్జాతీయ నాటకోత్సవాలకు 80 దేశాలు తమతమ ఉత్తమ నాటక సమూహాలను పంపుతాయని తెలుస్తున్నది వీటిలో అమెరికా బ్రిటన్ రష్యా, భారతదేశం ఉన్నాయి

వాడుకగా

ఆర్యన్ టూత్ బ్రష్ ప్రతి దినం వాడినందువల్ల మీ పళ్లు జీవితాంతం దృఢముగ నుండుటయే గాక వాటిని తెల్లగా ఆరోగ్యకరముగా ప్రకాశవంతముగా జేయును

ఉపయోగించండి

Aryan

సరియైన ఆకారముగల టూత్ బ్రష్

చక్కగా శుభ్రపరచును - చాలకాలము వాడవచ్చును!

డిస్ట్రిబ్యూటర్లు ది అసోసియేటెడ్ మర్కంటైల్ కార్పొరేషన్, పో బా నెం 1395 మద్రాసు 1

ఈ రాష్ట్రంలో 25 యేండ్లుగా వ్యాపారం విజయవంతంగా చేస్తున్న ప్రముఖ సంస్థ

మీకు వడ్రంగాల * కార్లకు * ట్రక్కులకు మోటారు విడిభాగములు పరికరములు అందించుటకు సంసిద్ధముగా నున్నది

క్షణంలో కారుకదిలేందుకు

డిఫయన్స్ బ్యాటరీ వాడండి

"స్టుడిబేకర్" - డీసెల్ అండ్ పెట్రోల్ ట్రక్కులు కార్లు-

"హిందూస్థాన్ ట్రావెలర్" - ఆరు మంది పట్టే

స్టేషన్ వాగనులకు,

డీలర్లు

* ఒక దపా విచ్చేయండి లేదా వ్రాయండి
* నమ్మకమైన సేవచేయ సిద్ధముగా నున్నాము

డిఫయన్స్ ఆటోమొబైల్స్

మెహతా మహాల్ మహాత్మా గాంధీరోడ్, సికందరాబాద్ ఫోన్ 6288

సిద్దియాంబర్ బజార్, హైదరాబాద్ ఫోన్ 4780

ప్రొప్రయిటర్లు మెసర్సు చందూలాల్ మెహతా & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి

సత్యాహింసలతో ప్రపంచ వ్యవస్థ

విశ్వధర్మ సమ్మేళన విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 18 పరస్పర వివాదాలను, ప్రత్యేక భావాన్ని పెంపొందిస్తూ సత్యం ప్రేమ, అహింసలు ప్రాతిపదికగా గల ఒక నూతన ప్రపంచ వ్యవస్థను రూపొందించటానికి కృషి చేయాలని విశ్వధర్మ సమ్మేళనము ప్రపంచప్రజలకు విజ్ఞప్తిచేసింది రెండు రోజులుగ జరుగుతున్న యీ సమావేశం యివాళ ఆఖరు అయింది

ఈ లక్ష్యాన్ని సాధించేందుకుగాను, సత్యం, ప్రేమ, అహింసల పత్తా ఎలాంటదో పరిశోధించేందుకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గూడా యీ సమావేశం నిర్ణయించింది ఆ పాదిమం నుంచి మానవజాతికి సంబంధించిన శాస్త్రాలు వివిధ ఆధ్యాత్మిక ఉద్యమాలను పరిశీలించటంద్వారా, యీ శీలాల విలువను తేలుస్తారు

ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మతాల ప్రతినిధులు విశ్వధర్మ పరిషత్తు స్థాపకసభ్యులుగా ఉండాలన్న శ్రీమతి సుశీల కుమారీ ప్రతిపాదనను సమావేశం ఆమోదించింది ఈ సమావేశ కార్యక్రమాన్ని కొనసాగించేందుకుగాను అన్ని మతాల ప్రతినిధులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని గూడా నిర్ణయం జరిగింది

ఎర్రకోటవద్ద జరిగిన యీ సమావేశానికి ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక మతాలు ధర్మాలకు సంబంధించిన వాదాపు రెండు వందల మంది ప్రతినిధులు వచ్చారు

"శాంతి సత్యం, సర్వజనశ్రేయోలే ప్రపంచ మతాల సారము కాబట్టి అన్ని మతాలు, యుద్ధాలు, పోరాటాలను గర్హించి, శమదమాది శీలాలను ఉపపాదించాయి' అని పార్లమెంటు సభ్యుడు సేఠ్ గోవిందదాస్ ప్రధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు శ్రీ హాలాకోస్ అలెగ్జాండర్ బలపరిచారు